RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana
Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 48 | గురువారం 28. 5. 2026 | ఎడిటర్ : జేరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

విలేకరులు కావలెను
తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
9182328292

## వడ్ల పైసలు కేంద్రమిస్తుంటే కొనడానికి ఇబ్బందేంటి?

- ధాన్యం కొనుగోళ్లపై ప్రభుత్వానికి సరైన ప్రణాళిక లేదని,
- నెల రోజులుగా మొత్తుకుంటున్నా ప్రభుత్వం వడ్లు కొనకుండా రైతులను అరిగోస
- తడిసిన ధాన్యం పేరుతో పెద్ద ఎత్తున కోత విధిస్తూ రైతులను దోచుకుంటున్నారు
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విధ్వంసకర వ్యాఖ్యలు దుర్మార్గం



## లక్ష్మీనరసింహ స్వామి వారి సేవలో గవర్నర్ కుటుంబం

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సతీమణి జానకి శుక్లా, గవర్నర్ కూతురు నీతి శుక్లా బుధవారం కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి దేవస్థానం అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో భవానీ శంకర్ ఆలయ సంప్రదాయం ప్రకారం వారిని ఆహ్వానించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు.



# పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములు

### తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



- జూన్ చివరి నాటికి మరో లక్ష ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ
- జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు
- జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం.
- ఒక్క రూపాయి ఫీజు కూడా తీసుకోకుండా మహిళల పేరుమీద రిజిస్ట్రేషన్ చేస్తాం
- ఒక్కో నియోజకవర్గానికి 3,500కు పైగా ఇళ్లు ఇచ్చాం
- రెండో విడతలో 2వేల ఇళ్లు కేటాయిస్తాం'

తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా త్వరలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ కార్యక్రమం చేపడతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే సుమారు లక్ష ఇళ్ల నిర్మాణం పూర్తయిందని చెప్పారు. జూన్ చివరి నాటికి మరో లక్ష పూర్తవుతాయన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలో 18వేల ఇళ్లు మంజూరు చేశామని మంత్రి వివరించారు. సచివాలయంలో సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్‌తో కలిసి పొంగులేటి మీడియా సమావేశం నిర్వహించారు. "తొలిదశలో హైదరాబాద్‌లో లక్ష ఇళ్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. దీనికి అవసరమైన కార్యాచరణ కోసం క్షేత్రస్థాయిలోకి వెళ్లాం. 13 చోట్ల స్థలాలు పరిశీలించాం. జీహెచ్ఎంసీలో స్థలం కొరతతో 18వేల ఇళ్లే ఇచ్చాం. పేదల ఇళ్ల కోసం విలువైన ప్రభుత్వ భూములను కేటాయిస్తున్నాం. జీవనోపాధికి అనుగుణంగా ఉండే ప్రాంతాల్లో, నివాసయోగ్యమైన ప్రదేశాల్లో ఇళ్లు నిర్మించి ఇస్తాం. పేదల ఆలోచనలు, సూచనలకు అనుగుణంగానే యుద్ధ ప్రాతిపదికన ఇళ్లు నిర్మిస్తాం.

హైదరాబాద్ తెలంగాణ వాణి)

# రైతు డిస్కం లైసెన్స్ దరఖాస్తును తిరస్కరించండి

### ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు హరీష్ రావు లేఖ



డిస్కం లైసెన్స్ దరఖాస్తును తిరస్కరించాలని తెలంగాణ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్‌కు మాజీమంత్రి హరీష్ రావు లేఖ రాశారు. మూడో డిస్కం ఏర్పాటు ప్రతిపాదన వెనుక విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే కుట్ర దాగి ఉందని ఆరోపించారు. రైతు డిస్కంపై ప్రజాభిప్రాయం తీసుకోకుండా, అసెంబ్లీలో చర్చించకుండా ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం తీసుకుందని విమర్శించారు. రైతు డిస్కం ఏర్పాటు చేయాలని రైతులు, రైతు సంఘాలుగానీ, ప్రజాప్రతినిధులుగానీ ఎవరూ అడగలేదన్నారు. 29 లక్షల మంది వ్యవసాయ వినియోగదారుల కోసం కేవలం 2 వేల మంది సిబ్బందిని కేటాయించడం దారుణమని పేర్కొన్నారు. సిబ్బంది కొరత, సమన్వయ లోపంతో క్షేత్రస్థాయిలో విద్యుత్ ప్రమాదాలు పెరిగే అవకాశం ఉందన్నారు. ఆదాయ వనరులు చూపకుండా, రూ. 35 వేల కోట్ల బకాయిల వసూలు బాధ్యత కొత్త డిస్కంకు అప్పగించడం ఏంటి? అని ప్రశ్నించారు. ఇండియన్ ఎలక్ట్రిసిటీ యాక్ట్ ప్రకారం 30 లక్షల మంది రైతుల అనుమతి లేకుండా కొత్త డిస్కంలోకి మార్చడం చట్టవిరుద్ధం అని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు.

హైదరాబాద్ తెలంగాణ వాణి)



## తుమ్మిడిహెట్టిపై సీఎం రేవంత్ కీలక అడుగు

- మహారాష్ట్ర సీఎంకు సంచలన లేఖ
- రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టుల పునరుద్ధరణ,
- రైతాంగ ప్రయోజనాలే లక్ష్యంగా సీఎం
- ఎత్తు పెంపుపై సమీక్షించండి..
- ముంపు ప్రభావం తక్కువే..
- కరెంట్ అవసరం లేకుండా నేరుగా గ్రావిటీతో తెలంగాణకు నీటిని తరలింపు

## తెలంగాణలోనూ శ్రీలంక, బంగ్లాదేశ్ పరిస్థితులు

- మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్
- సింగరేణిలో 40 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గు మాయం
- తనపై తెలంగాణ ఉద్యమంలో 226 కేసులు
- సింగరేణిని సీఎం తన బామ్మర్దికి అప్పగించా
- ఫార్మా కంపెనీని కాలుస్తా అన్న జడ్చర్ల ఎమ్మెల్యే పై కేసు పెట్టారా..?



## పినరయి విజయన్ నివాసంలో ఈడీ సోదాలు

తిరువనంతపురంలోని పినరాయి విజయన్ అద్దె నివాసంలో, కన్నూర్‌లోని అతని కుటుంబ ఇంటిలో ఏకకాలంలో సోదాలు
ఈడీ సోదాలు ఖండించిన ఎంకే స్టాలిన్
ప్రజలను సమీకరించి ఈ రాజకీయ నాటకాలను ఎదుర్కొంటాం.సీపీఐ(ఎం)



హైదరాబాద్: రాష్ట్రంలోని యూడీఎఫ్ ప్రభుత్వం, కేంద్ర సంస్థలను ఉపయోగించి రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వ ఫాసిస్టు పద్ధతిని అనుసరిస్తోంది. సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యుడు, అసెంబ్లీ ప్రతిపక్ష నాయకుడైన పినరాయి విజయన్ నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తనిఖీ నిర్వహిస్తోంది. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన ఈ చర్యకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా భారీ నిరసన వ్యక్తమవుతోంది. బుధవారం ఉదయం 6 గంటలకు ఈడీ అధికారులు భారీ సన్నాహాలతో రహస్యంగా తనిఖీ ప్రారంభించారు.

## గాంధీభవన్‌లో కాంగ్రెస్ నేతల ఘర్షణ..

గాంధీభవన్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, అజహరుద్దీన్ సమక్షంలోనే నేతలు ఫిరోజ్‌ఖాన్, ఉస్మాన్ అల్ హజ్రీ బాహాబాహీ ఈ పరిణామంతో మంత్రి అజహరుద్దీన్ అక్కడి నుంచి వెళ్లిపోయారు

## కేసులకు, అరెస్టులకు భయపడను

- తన వద్దకు అరెస్ట్ చేసేందుకు కూడా ఎవరూ రాలేదు
- పభుత్వమే తనపై నేరుగా కేసులు తెలంగాణ వ్యక్తి ఏపీ రాజకీయాల గురించి మాట్లాడటం ఏంటని అడుగుతున్నారు



## పోలీసు కస్టడీకి బండి భగీరథ్.. అరణ్య ఫాంహౌస్‌లో సీన్ రీకన్‌స్ట్రక్షన్

ఈ నెల 16న అరెస్టయిన భగీరథ్
ప్రస్తుతం చర్లపల్లి జైలులో రిమాండ్





## ప్రధాని మోదీతో విజయ్ భేటీ..

తొలుత ఢిల్లీలోని తమిళనాడు భవన్‌కు చేరుకున్న విజయ్..
సీఎం అయ్యాక ఆయన తొలిసారి ప్రధానితో సమావేశం
దాదాపు 25 నిమిషాలపాటు సాగిన ఈ భేటీ
ఫొటోలను పీఎంవో 'ఎక్స్' వేదికగా పోస్టు

## వడ్ల కల్లాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలి

**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్**



**ఎల్లారెడ్డి, మే 27 (తెలంగాణ వాణి)**
ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రైతులు, రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకొని కీలక ఆదేశాలు జారీ చేశారు. వడ్ల కల్లాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కామారెడ్డి డీఎంతో ప్రత్యేకంగా మాట్లాడి, వర్షాకాలం ప్రారంభం కాకముందే రైతుల ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసి తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని, ధాన్యం నిల్వల కారణంగా నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని హెచ్చరించారు. వచ్చే వారం రోజుల్లో కల్లాల్లో ఒక్క ధాన్యం బస్తా కూడా నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## సూర్యచంద్రులు ఉన్నంత కాలం నెహ్రూ కీర్తి

**జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.**



**కోరుట్ల:మే 27(తెలంగాణ వాణి)**
భారతదేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతిని ప్రతి ఏటా మే 27న నిర్వహిస్తారని,1964మే 27న మరణించారు.ప్రాథమిక భారతదేశ నిర్మాణానికి శాస్త్రీయ దృక్పథానికి అలినో ద్యమానికి ఎనలేని సేవలు అందించారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నా రు.మే 27 1964న జవహర్ లాల్ నెహ్రూ మృతి చెందారని ప్రతి ఏటా మే 27న దేశ వ్యాప్తంగా ఆయన స్మారక స్థలమైన శాంతివాన్ న్యూఢిల్లీ వద్ద ప్రముఖులు నివాళులు అర్పిస్తారని తెలిపారు.దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసు కుంటూ ప్రధానమంత్రి ఇతర రాజకీయ ప్రముఖులు నెహ్రూ చిత్ర పటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటిస్తారని రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో వర్ధంతి నిర్వహిస్తారన్నారు. జవహర్లాల్ నెహ్రూ ఉత్తర ప్రదేశ్ అలహాబాద్ లో 1889 నవంబర్ 14న జన్మించారని ఆగస్టు 17 1947 నుండి మే 27 1964 వరకు భారత దేశానికి సుదీర్ఘకాలం పాటు తొలి ప్రధానిగా ఆయన పని చేశారని పిల్లలంటే ఆయనకు ఎంతో ఇష్టమని అందుకే ఆయన పుట్టిన రోజున బాలల దినోత్సవంగా జరుపు కుంటారన్నారు.నవభారత నిర్మాత స్వాతంత్ర సమర యోధులు భారతదేశ మొట్ట మొదటి ప్రధాని భారత రత్న జవహర్లాల్ నెహ్రూ కీర్తి ప్రతి ష్టలు సూర్యచంద్రులు ఉన్నం తవరకు నిలిచి ఉంటాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు.పండిత్ జవహర్లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా కోరుట్ల పట్ట ణంలో గల జువ్వాడి కృష్ణా రావు స్వగృహం జువ్వాడి భవన్లో నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లో దేశం మొత్తాన్ని డ్యూటీ చేసి దేశ సంపద నంతా విదేశీయులు ఆంగ్లే యులు దోచుకెళ్లారని ఆ సందర్భంగా దేశ పరిపాలన మగ్గాలు చేపట్టి పండిట్ జవ హర్లాల్ నెహ్రూ తన దూర దృష్టితో దార్శనికతతో దేశ అభివృద్ధికి బాటలు వేశారని కొనియాడారు.ఈ కార్యక్రమం లో జువ్వాడి కృష్ణారావుతో పాటు కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగా ధర్,కోరుట్ల వ్యవసాయ మార్కెట్ చైర్మన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి,యూత్ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీం,కౌన్సిలర్ శోగ్రాభి, నాయకులు నజ్జు,ఏఆర్ అక్బర్,ఎంబేరి సత్యనారా యణ,చెట్మెల్లి రంజిత్ గుప్తా,అశోక్,నవీన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేతి పంపు లేక అవస్థలు




**జూలూరుపాడు: మే 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి):**
వెంగన్నపాలెం ఎస్సీ కాలనీ లో హ్యాండ్ బోర్ లేక తీవ్ర ఇబ్బంది. దళిత వాడ ప్రాంతంలో ఉన్న కాలనీ ప్రజలు తాగునీటి సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సరైన త్రాగునీటి సరఫరా చెయ్యని దుస్థితి, నిత్యం త్రాగునీటి కోసం రిస్కులు పడాల్సి వస్తుంది. కాలనీలో గతంలో ఏర్పాటు చేసిన మూడు బోర్లు దాదాపు 20 సంవత్సరా క్రితం ఎర్పాటు చేశారు గత కొన్ని సంవత్సరాలుగా పనిచేయకపోవడంతో కాలనీ ప్రజలు నీళ్ల కోసం అల్లాడుతున్నారు. గ్రామంలో ఏ చిన్న కార్యక్రమం జరిగినా నీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సినపరిస్థితి నెలకొంది. ఒకప్పుడు బోర్ల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే అవకాశం ఉండేదని, ప్రస్తుతం ఒక్క హ్యాండ్ బోర్ కూడా పనిచేయకపోవడం బాధాకరమని కాలనీ ప్రజలు వాపోతున్నారు.కాలానికి కొద్దీ దూరంలో ఉన్న హ్యాండ్ బోర్ నిరుపయోగంగా దర్శనమిస్తుంది, మండల కేంద్రానికి ఎస్సీ కాలనీ అనుకోని ఉన్నప్పటికీ అధికారులు,ప్రజాప్రతినిధులు, వెంగన్నపాలెం పంచాయతీ పాలకవర్గం తమ సమస్యను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చూసీ చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎండాకాలంలో నీటి సమస్య మరింత తీవ్రమవు తోందని, హ్యాండ్ బోర్ లు ఏర్పాటు చేస్తే ప్రజల దాహార్తి తీరడంతో పాటు గ్రామంలో జరిగే వివిధ కార్యక్రమాలకు కూడా ఉపయోగపడుతుందని గ్రామస్తులు కోరుతున్నారు. ఏళ్ల తరబడి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తున్నప్పటికీ పరిష్కారం కనిపించకపోవడంతో “ఈ సమస్య ఎప్పటికైనా తీరుతుందా?” అనే ప్రశ్న కాలనీ ప్రజల్లో మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. వెంటనే స్పందించి దళిత వాడల్లో హ్యాండ్ బోర్ లు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు ప్రభుత్వాన్ని, అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు..

# నెహ్రూ ఆశయాలే మాకు స్ఫూర్తి

- డిసిసి అధ్యక్షులు చొప్పదండి ఎమ్మెల్యే, మేడిపల్లి సత్యం
- మాజీ ప్రధాని నెహ్రూ ఆలోచన విధానాలతో నేడు సస్యశ్యామలంగా ఉన్న భారత్

**కరీంనగర్:మే 27 (తెలంగాణ వాణి)**
భారత తొలి ప్రధాన మంత్రి, భారతరత్న స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా బుధ వారం కరీంనగర్ డిసిసి కార్యా లయంలో స్మారక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా.మేడి పల్లి సత్యం హాజరై,సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నగరంలోని సవ రన్ స్ట్రీట్ లో పాత నెహ్రూ విగ్రహం ఉన్న ప్రాంతంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షు లు వైద్యుల అంజన్ కుమార్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసయ్య, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ తో పాటు పలువు రు కార్పొరేటర్లు ముఖ్య నాయకులు హాజరై నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడిపల్లి సత్యం వి.అంజన్ కుమార్ మాట్లాడు తూ భారతదేశం మొట్ట మొదటి ప్రధానమంత్రి అదే విధంగా జాతీయ ఉద్యమం లో మహాత్మా గాంధీతో కలిసి పోరాటం చేసిన జవహర్ లాల్ నెహ్రూ వర్ధంతి సంద ర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో వారికి ఘనంగా నివాళులర్పించడం



జరిగింది. జవహర్ లాల్ నెహ్రూ స్వాతంత్ర ఉద్యమంలో 10 సంవత్సరాలకు పైగా జైలు జీవితం గడిపి స్వాతంత్ర సముపార్జనలో కీలకపాత్ర వహించిన గొప్ప నాయకుడు జవహర్లాల్ నెహ్రూ,ఒక గొప్ప సంపన్న కుటుంబంలో పుట్టి ఈ దేశం కోసం సర్వం త్యాగం చేసిన మహనీయులు,ఈ దేశం బాగుపడాలని ఉద్య మం చేపట్టి,స్వాతంత్ర్య అనంతరం ఈ దేశం మొట్ట మొదటి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి నాడు ఈ దేశంలో గుండు సూది కూడా తయా రు కాని పరిస్థితుల్లో పంచవర్ష ప్రణాళికలను నెలకొల్పి బాక్ర నంగల్ ప్రాజెక్టు,నాగార్జున సాగర్,శ్రీశైలం ప్రాజెక్ట్ లాంటి ఎన్నో సాగు త్రాగునీటి ప్రాజెక్ట్ లు నిర్మించి,నిర్మాణ దశలోనే కానీ స్వయంగా వాటిని పరిశీ లించి పర్యవేక్షించి నేటికీ ఎంతో మన్నిక గల ప్రాజెక్టుగా ఉండడం వారి పని తనానికి నిదర్శనం.ఐఐటీలు,ఎయిమ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే జవహర్లాల్ నెహ్రూ ఈ దేశాన్నీ అభివృద్ధి పథంలో నడిపించడానికి చేపట్టిన ఆలోచనలు సంస్కరణలు ఎన్నో ఉన్నాయి,వారి ఆశయ సాధన కోసం ఈరోజు కాంగ్రెస్ పార్టీ అగ్ర



నేతలు సోనియా గాంధీ గాని రాహుల్ గాంధీ కానీ నిరంతరం దేశ అభ్యున్న తి కోసం అభివృద్ధి కోసం పోరాడుతున్నారు,కాంగ్రెస్ పార్టీషనులమైన మేమంతా వారి ఆశయ సాధన కోసం వారు చెప్పిన బాటలో నడుస్తూ పార్టీ పటిష్టత కోసం ప్రజా సేవ కోసం కృషి చేస్తు న్నాము.ఈ సందర్భంగా జవహర్ లాల్ నెహ్రూను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిం చుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాలలో నాయ కులు ఎండి తాజ్,మడుపు మోహన్,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్,ఉప్పుల అంజనీ ప్రసాద్,సరిల్ల ప్రసాద్,వరాల నర్సింగం,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,అహమ్మద్ అలీ,అబ్దుల్ రహమాన్,వంగల విద్యా సాగర్,సువీన్ యాదవ్, మూల రవీందర్ రెడ్డి,రూపు రెడ్డి శ్రీనివాసరెడ్డి,గడప శ్రీనివాస్,సరిల్ల రతన్ రాజు, నిహాల్,కంకణాల అనిల్, విక్టర్,అమీర్,ఇమ్రాన్, కుంభాల రాజు కుమార్, శిల్ప,లాయికు,సత్తినేని శ్రీకాంత్,మేకల నరసయ్య, గడ్డం శ్రీరామ్,మంద మహేష్, మాజీద్ అలీ ఖాన్,వీర దేవేందర్,ఇమ్రాన్ గని, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొద్దునిద్ర వీడాలి

- వరి ధాన్యపు కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన గంగుల
- కొనుగోలు సెంటర్లలో తడిసిన దాన్యాన్ని చూసి ఆదికారుల పై గంగుల ఫైర్
- రెండు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేయాలి

**కరీంనగర్ రూరల్:మే 27 (తెలంగాణ వాణి ప్రతినిది)**
రెండు రోజుల్లో కరీంనగర్ నియోజకవర్గంలోని రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే ఆ ధాన్యాన్ని జిల్లా అధికారుల ఇండ్ల ఎదుట పోస్తామని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం కరీంనగర్ నియో జకవర్గంలో వారు విస్తృతంగా పర్యటించారు.మొదటగా కరీంనగర్ నియోజకవర్గంలోని రూరల్ మండలం లోని నగునూరులోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీ లించారు.ఈ సందర్భంగా రైతులు ఎమ్మెల్యే గంగులకు వారి గోడును వెళ్ళబోసుకు న్నారు.ధాన్యం తీసుకువచ్చి నెలన్నర గడుస్తున్న పట్టించు కున్న నాథుడు లేదని నిన్న కురిసిన వర్షానికి ధాన్యం మొత్తం తడిసిందని ఈ ధాన్యాన్ని కొనకపోతే మాకు ఆత్మహత్య శరణమని ఎమ్మెల్యే గంగుల ముందు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆవేదనను చూసి చలించి పోయిన ఎమ్మెల్యే గంగుల అప్పటికప్పుడు జిల్లా అడిషనల్ కలెక్టర్ తో మాట్లా డారు.ఏఎంసి లో ఉన్న గోదాం నెంబర్ 7 ను రైతుల ధాన్యం నిలువ కోసం కేటా యించాలని వారిని కోరారు. సివిల్ సప్లై అధికారులను అప్పటికప్పుడు కేంద్రానికి పిలిపించారు.కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై వారిని నిలదీశారు.ఈ సందర్భంగా అధికారులు.హమాలీల కొరత ఉన్నదని,రవాణాకు లారీల కొరత ఉన్నదని ఎమ్మెల్యే గంగులకు తెలియజేశారు. వెంటనే గ్రామంలో ఉన్న ట్రాక్టర్లను రవాణా కోసం మాట్లాడారు.అప్పటికప్పుడు హమాలీలను మాట్లాడి ధాన్యం తరలింపునకు కృషి చేశారు.తదుపరి రూరల్ మండలం చేగూర్తిగ్రామానికి చేరుకున్న వారు.అక్కడున్న రైతుల దినస్థితిని చూసి చలించి పోయారు.కేంద్రంలో ఎక్కడ చూసినా తడిసిన వరి ధాన్యాన్ని చూసి



బాధప డ్డారు.అక్కడున్న రైతులు పూర్తిగా ధాన్యం తడిచిపో యిందని మాకు దిక్కెవరిని ఆత్మహత్య శరణ్యమని ఎమ్మెల్యే గంగుల ముందట వాపోయారు.వారికి ఎమ్మెల్యే గంగుల నేనుండగా ఎలాంటి ఇబ్బంది మీకు కలగదని వారికి ధైర్యాన్ని కల్పించారు. అప్పటికప్పుడు కూలీలను ట్రాక్టర్ల ద్వారా తీసుకువచ్చి ట్రాక్టర్లను ఏర్పాటు చేసి దగ్గరుండి మరీ ధాన్యాన్ని అధికారులతో కాంట వేయిం చి రైస్ మిల్లులకు తరలించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ ఎప్పటినుండో ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండి రైతులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని సంచుల కొరత,టార్పాలిన్ల కొరత హమాలీ కొరత,రవా ణా కొరత ఇలా ఏ విభాగంలో చూసిన ప్రభుత్వ అలసత్వం కొట్టొచ్చినట్టు కనబడుతుంద న్నారు.కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ప్రతిగింజను కొను గోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందన్నారు మొద్దు నిద్రలో ఉన్న ప్రభు త్వంను మేము హెచ్చరించి నప్పటికీ వారిలో మార్పు రాలేదన్నారు.మా బిఆర్ఎస్ హయాంలో కెసిఆర్ పాలనలో మే 5వ తేదీలోగా కొనుగోళ్ళు పూర్తి చేసి రైతులకు డబ్బులు చెల్లించామన్న ఆయన



కాంగ్రెస్ పాలనలో మే మాసం చివరికి వచ్చినప్పటికీ 50 శాతం కూడా కొనుగోలు చేయలేదన్నారు. కొనుగోళ్ళలో అటు రైస్ మిల్లర్ల పైన ఇటు అధికారుల పైన ప్రభుత్వానికి నియంత్రణ లేకుండా పోయిందన్నారు. వర్షాలు పడితే రైతులు ఇబ్బందులు పడుతారని ఆనాడే చెప్పామన్న గంగుల ఇప్పుడు అకాల వర్షంతో తడిసిన ధాన్యం కొనుగోలు చేయమంటున్నారని ఆవేద నవ్యక్తంచేశారు.మీ జాప్యంతో నే ధాన్యం తడిసిందని మీరు కొనుగోలు చేయకపోతే అధికారుల ఇంటి ముందు పారబోస్తామని చెప్పడంతో… ఇప్పుడు కొనుగోలు కేంద్రాల ను రీ ఓపెన్ చేశారన్నారు. రెండు రోజుల్లో తడిసిన తడవని ప్రతిగంజను కొనుగో ళ్ళు పూర్తి చేయాలని లేక పోతే అధికారుల ఇంటి ముందే పోసి ఆందోళన చేపడుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి,దుర్షేడ్ ప్యాక్ చైర్మెన్ తోట తిరుపతి, ఫాక్స్ డైరెక్టర్ లక్ష్మయ్య, మహేందర్,నాయకులు సుంకిశాల సంపత్ రావు, రంగారెడ్డి,కోటేశ్వర్,వినయ్, అరే శ్రీకాంత్, భద్రయ్య, రామ్ రెడ్డి, నేతి రవి వర్మ, పలువురు బారసా నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

# గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలి

- దేశవ్యాప్తంగా “గాయ్ రక్షక్ దళ్” ఏర్పాటు
- భారత ఐక్యత కోసం ముస్లింల త్యాగాలు చారిత్రాత్మకం
- రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ

**ఖమ్మం, మే 27 (తెలంగాణ వాణి)**
భారతీయ సంస్కృతి, సహజీవన స్ఫూర్తి, మానవతా విలువలకు ప్రతీకగా గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక, ఫౌండర్ జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోమాత రక్షణ కేవలం ఒక మతానికో, వర్గానికో పరిమితం కాదని, అది భారతీయ సంస్కృతి, జాతీయత, మానవత్వానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా “గాయ్ రక్షక్ దళ్” ఏర్పాటు ద్వారా గోవుల సంరక్షణకు సమగ్ర విధానాలు తీసుకురావాలని సూచించారు. ప్రతి గోశాలకు బీమా సదుపాయం, పశువైద్యులచే ప్రతి 15 రోజులకు వైద్య పరీక్షలు, ప్రత్యేక బీడు భూముల కేటాయింపు వంటి చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. “హమ్ గాయ్ భక్షక్ నహీ… గాయ్ రక్షక్ హై” అనే సందేశాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గోవధ ఫ్యాక్టరీలకు ముస్లింల పేర్లు పెట్టి




సామాజిక విద్వేషాలను కొందరు మతోన్మాదులు రెచ్చగొట్టడం సరికాదని ఆయన స్పష్టం చేశారు. అలాంటి ఫ్యాక్టరీలను నిర్వహించే వారు తమ పిల్లల పేర్లతోనే వ్యాపారాలు కొనసాగించాలని సూచిస్తూ, సమాజంలో పరస్పర గౌరవం, బాధ్యతా భావం పెరగాలని హితవు పలికారు. మతాల పేర్లతో విభేదాలు సృష్టించడం కన్నా, భారతీయులుగా ఐక్యంగా నిలబడటమే దేశానికి శ్రేయస్కరమని అన్నారు. ఈ సందర్భంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో ముస్లిం మహనీయుల పాత్రను ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. జాతీయ జెండా రూపకల్పనలో కృషి చేసిన సూరయ్య త్యాబ్జీ, “జైహింద్” నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన అదిబ్ హసన్ సఫ్రాని, “క్విట్ ఇండియా” నినాదాన్నిచ్చిన యూసుఫ్ మెహర్ ఆలీ, నేతాజీకి విరాళాలు అందించిన అబ్దుల్ హబీబ్ యూసుఫ్ మార్ఫాని, వంటి మహనీయుల సేవలు భారత ఐక్యతకు చిరస్మరణీయమని కొనియాడారు. దేశం అనేది కేవలం భూభాగం కాదని, పరస్పర గౌరవం, సహజీవనం, త్యాగాలతో నిర్మితమైన మహోన్నత భావన అని సయ్యద్ సాదిక్ ఆలీ పేర్కొన్నారు. గోమాత పరిరక్షణతో పాటు భారతీయుల ఐక్యత కోసం అన్ని వర్గాలు కలిసి ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. సమాజంలో ద్వేషం కన్నా దయ, విభజన కన్నా బంధుత్వం, మతాల మధ్య విభేదాల కన్నా భారతీయత గొప్పదనే సందేశాన్ని ఆయన వ్యాఖ్యలు ప్రతిబింబించాయి. ఈ సమావేశంలో సయ్యద్ సాదిక్ అలీ, రాజ్యాంగ పరిరక్షణ వేదిక పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నజీరుద్దీన్, కూసుమంచి, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి రాజ్యాంగ పరిరక్షణ వేదిక అధ్యక్షులు మహమ్మద్ ఖలీమ్, సైదా, సుభాని, నిజాంపేట్ కార్యదర్శి మున్నా భాయ్, హబీబ్, ఖమ్మం పట్టణ టూ టౌన్ అధ్యక్షులు అల్లా బకాష్, ఎండి. షఫీ, ఎండి. గులాం నబి, సారధి నగర్ రాజ్యాంగ పరిరక్షణ వేదిక కార్యదర్శి ఎండి గౌస్, ఎండి. ఖుద్రతుల్లా, ఎండి. హాది, ఎండి. కలీము భాయ్, ఎండి. అమ్జద్ పాషా, అల్లాభక్ష్, ఎస్కే. ఆరిఫ్ న్యాయవాది, తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు

## ఎరువుల దుకాణాల్లో టాస్క్ ఫోర్స్ అధికారుల తనిఖీలా తాకిడికి,

**ఎరువుల అధికారులు సరి అయిన క్రమంలో అందజేస్తామన్న యాజమాన్యం**

**జగిత్యాల/ బుగ్గారం: 27 మే (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున వివిధఎరువుల దుకాణాలను అనుసరించి మండల టాస్క్ ఫోర్స్ బృందం అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈపాస్ మెషిన్ ఎరువుల నిల్వలు, రికార్డులు, బిల్లులు తదితర వివరాలను పరిశీలించారు. ఎరువుల యాజమాన్యాలు యూరియాను వ్యవసాయ రైతులకు మాత్రమే విక్రయించాలి. లేదా, వ్యవసాయేతర వ్యక్తులకు విక్రయిస్తే మాత్రం ఎరువుల యజమాన్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. రైతులకు క్రమంగా బిల్లులు ఇవ్వాలి అంటూ బిల్లుల విషయంలో నిర్లక్ష్యం వహించరాదని చెప్పారు. బిల్లుల విషయంలో పరిశీలిస్తూ రైతులకు వెంట వెంట ఎరువు కొన్న రైతుకు వెంటనే బిల్లులు ఇవ్వాలంటూ బుక్కులు పరిశీలించారు.ఈ టాస్క్ ఫోర్స్ బృందంలో బుగ్గారం వ్యవసాయ అధికారి అక్షిత, మరియు బుగ్గారం పోలీసు



స్టేషన్ హెడ్ కాన్స్టేబుల్ శ్రీనివాస్ రావు, రెవెన్యూ అధికారి సురేందర్ రావు తదితర అధికారులు పాల్గొన్నారు

## తడిసిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్**



**కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) మే.27**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అయినాపూర్ గ్రామంలో ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రానికి వెళ్లి తడిసిన ధాన్యాన్ని పరిశీలించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోనీ నిన్న కురిసిన అకాల వర్షానికి అన్ని గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలలో వడ్ల తడిసి రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు తడిసిన ప్రతి ధాన్యం గింజను కూడా ప్రభుత్వమే కొనుగోలు చేయాలి తడిసిన పేరుతో కొర్రలు పెడుతూ తరుగు చేయకుండా కొనుగోలు చేయాలనీ కొనుగోలులో జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రాల వద్ద నిల్వ ఉంచిన ధాన్యం బస్తాలు నిన్న కురిసిన వర్షాలకు తడిసిపోయాయి తడిసిన ప్రతి ధాన్యం గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయాలి సకాలంలో మార్కెట్లోకి లారీలు పంపకపోవడం వలన ఈ నష్టం జరిగిందని ఇప్పుడున్న సకాలంలో లారీలు పంపి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నష్టం కలవకుండా చూడాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు నాయకులు ఉల్లంపల్లి సాయిలు సున్నం యాదగిరి కానుగుల రాజు పాకనాటి బాలు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి.

- అకాల వర్షాలకు రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**ఇబ్రహీంపట్నం మే 27 (తెలంగాణ వాణి విలేకరి)**
మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి. జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులనుఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ధాన్యం తూకం,నిల్వ రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలనిసంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు.అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఆర్డీవో నరసింహ రావు,డిసి ఎస్ఓ జితేందర్ రెడ్డి , తహసీల్దార్ బిఎస్ ఎస్ వరప్రసాద్,నాయబ్ తాహసిల్దార్ ఉమాపతి, సంబంధితఅధికారులుతదితరులుపాల్గొన్నారు.

## మల్లన్న పట్నాల్లో మాజీ మంత్రి



**జగిత్యాల:మే 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
–జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట్ గ్రామంలో బుధవారం జరిగిన మల్లన్న పట్నాలు, బోనాల కార్యక్రమంలో మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మల్లన్న స్వామి వారిని దర్శించుకున్నారు. జీవన్ రెడ్డి వెంట న్యాయవాది తాటిపర్తి రాంచంద్ర రెడ్డి, స్థానిక నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ విద్యాలయ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**



**జగిత్యాల:మే 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు.చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కొరకు బుధవారం చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీ.ఎడ్.

- 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఆరంభం
- ఎన్.సి.ఇ.టి.లో అర్హత సాధించడం తప్పనిసరి

**పటాన్ చెరు, మే 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరం నుంచి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని)ను ప్రవేశ పెట్టనుంది. ఈ ప్రోగ్రామ్ ద్వారా బి.ఎ. బి.ఎడ్., బి.ఎస్సీ. బి.ఎడ్. అనే నాలుగేళ్ల డ్యూయల్-మేజర్ అండర్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను అందిస్తుందని స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ రిచా శర్మ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. భారతదేశ జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ) 2020 చట్రంలో ఇది భాగమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను డాక్టర్ శర్మ వివరిస్తూ, భవిష్యత్తు కోసం అత్యంత అర్హత కలిగిన, బహుళ-విషయ పరిజ్ఞానం గల విద్యావేత్తలను తయారు చేసే లక్ష్యంతో, 12 తరగతి లేదా ఇంటర్మీడియెట్ తరువాత వెంటనే విషయ పరిజ్ఞానాన్ని వృత్తిపరమైన బోధనా శిక్షణతో అనుసంధానించ డానికి సమగ్ర ఉపాధ్యాయ విద్యా కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. పాఠశాల విద్యలోని వివిధ దశలలో ఉన్న విద్యార్థుల కోసం వారి వయస్సుకు తగిన అభ్యాస



అనుభవాలను సృష్టించగల ఉత్సాహవంతులైన, వృత్తిపరంగా శిక్షణ పొందిన, సామాజిక బాధ్యత గల ఉపాధ్యాయులను తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలియ జేశారు. నాలుగేళ్ల సమగ్ర కార్యక్రమం, కాబోయే ఉపాధ్యాయులకు విషయం, బోధనా పద్ధతులు, విలువలు, తరగతి గది ఆచరణలో సమగ్ర శిక్షణను అందించడమే ప్రధాన లక్షాలుగా డాక్టర్ రిచా పేర్కొన్నారు. ఈ పాఠ్యప్రణాళిక 21వ శతాబ్దపు ప్రపంచ విద్యా ప్రమాణాలకు అనుగుణంగా ఉంటూనే, బాల్య దశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ), ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్ఎల్ఎన్), సమ్మిళిత విద్య, భారతీయ విలువలు, సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలకు కూడా ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ సమగ్ర అండర్ గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ విద్యా కార్యక్రమం, కొత్త పాఠశాల నిర్మాణంలోని నాలుగు దశలైన- ఫౌండేషనల్, ప్రిపరేటరీ, మిడిల్, సెకండరీ (5౦3౦3౦4) కోసం ఉపాధ్యాయులను సిద్ధం చేస్తుందని డాక్టర్ రిచా వివరించారు. విద్యార్థులు సాంప్రదాయ ఐదేళ్ల మార్గానికి బదులుగా తమ ఉపాధ్యాయ విద్యను నాలుగేళ్లలో పూర్తి చేయవచ్చని, తద్వారా ఒక విద్యా సంవత్సరాన్ని ఆదా చేసుకోవచ్చని ఆమె తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి గాను, ఈ కార్యక్రమం దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 223 భాగస్వామ్య సంస్థలలో (ఐఐటీలు, ఎన్ఐటీలు, ప్రాంతీయ విద్యా సంస్థ (ఆర్ఐఈ)లు, కేంద్ర, రాష్ట్ర విశ్వవిద్యాలయాలతో పాటు గీతంలో కూడా) ఈ కోర్సును అందిస్తున్నారని, దాదాపు 16,950 సీట్లు దేశవ్యాప్తంగా అందుబాటులో ఉన్నాయని డాక్టర్ రిచా శర్మ పేర్కొన్నారు. జాతీయ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఎన్.సి.ఇ.టి.) 2026 ద్వారా ఈ కోర్సులో ప్రవేశాలను నిర్వహిస్తారని, ఈ పరీక్షలో సాధించిన అర్హతను బట్టే ఆయా సంస్థలు ప్రవేశాలు కల్పిస్తాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం, ఆసక్తి గల విద్యార్థులు లేదా వారి తల్లిదండ్రులు 95 42 42 42 59 / 66 లను సంప్రదించాలని, లేదా గీతం అధికారిక వెబ్ సైట్ ఊఊఊ.స్ర్ణఖఎ.వఱబ ను సందర్శించాలని డాక్టర్ రిచా సూచించారు.

# పెండింగ్ పనులు పూర్తి చేయండి

- కమిషనర్ ని కలిసి సమస్యలు వివరించిన తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్
- శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ గా నియమితులైన ఐ ఏ ఎస్ అధికారి నారాయణ్ అమిత్ ని, జీ ఎచ్ ఎం సి సీనియర్ ఇంజనీర్ శంకర్ నాయక్ ని, మర్యాద పూర్వకంగా కలిసిన పటాన్ చెరు మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్

**పటాన్ చెరు, మే 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు డివిజన్ పరిధి లోని జేపీ కాలనీ, పటాన్ చెరు లలో పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని తాజా మాజీ కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం నాడు కొత్తగా నియమితులైన ఐ ఏ ఎస్ అధికారి నారాయణ్ అమిత్ ను కలసి ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. నూతన సిసి రోడ్లు, వరద నీటి తరలింపు డ్రైన్ నిర్మాణ పనులకు నిధులు కేటాయించి, పూర్తి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే పటాన్ చెరు డివిజన్ పరిధిలో పెండింగ్ లో ఉన్న 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పూర్తి చేయవలసిన నూతన సిసి రోడ్లు, వరద నీటి తరలింపు కొరకు డ్రైన్ నిర్మాణం పూర్తి చేయాలని కోరుతూ పటాన్ చెరు శాసనసభ్యులు మహిపాల్ రెడ్డి లెటర్ హెడ్ అలాగే తన లెటర్



హెడ్ జత చేస్తూ మెట్టు కుమార్ యాదవ్ నూతన జోనల్ కమిషనర్ కి లేఖలు కూడా అంద జేశారు. పటాన్ చెరు డివిజన్ పరిధిలోని గోకుల్ నగర్ సరాయి మసీదు వద్ద వర్షాకాలం వర్షపు నీరు వెళ్లే మార్గం లేక జామ్ అవడం వల్ల వరద నీరు ఇళ్లల్లోకి వెళ్తోందని, ఈ సమస్య వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నందువల్ల అక్కడ త్వరితగతిన 45.50 లక్షల వ్యయంతో వరద నీటి తరలింపు కొరకు డ్రై నిర్మాణం చేపట్టవలసిందిగా కోరారు శ్రీ నగర్ కాలనీలో ఇంటి నెంబరు 12-158 వద్దనుండి మసీదు వరకు వరద నీటి తరలింపు కొరకు 19 లక్షల వ్యయంతో డ్రైన్ నిర్మాణంశ్రీనగర్ కాలనీలో 46.20 లక్షల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్ల నిర్మాణంశాంతినగర్ కాలనీలో 15 లక్షల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్ల నిర్మాణంనందన్ ప్యారడైజ్ కాలనీలో ప్లాట్ నెంబర్ 50 నుండి ప్లాట్ నెంబర్ 57 వరకూ,ప్లాట్ నెంబర్ 41



నుండి ప్లాట్ నెంబర్ 34 వరకూ, ప్లాట్ నెంబర్ 08 నుండి ప్లాట్ నెంబర్ 13 వరకూ 35 లక్షల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్ల నిర్మాణం నందన్ పారడైజ్ కాలనీలో ఎంట్రెన్స్ గేట్ వద్ద నుండి ప్లాట్ నెంబర్ 57 ( వినాయక మండపం ) వరకూ 35.50 లక్షల అంచనా వ్యయంతో నూతన సిసి రోడ్డు నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని మెట్టు కుమార్ యాదవ్ జోనల్ కమిషనర్ ని కోరారు. దానికి జోనల్ కమిషనర్ నారాయణ్ సానుకూలంగా స్పందిస్తూ కింది స్థాయి అధికారులతో చర్చించి తప్పకుండా సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ అధ్యక్షులు సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

**మహాదేవుని శ్రీనివాస్**

**కొమురవెల్లి (తెలంగాణ వాణి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు నెహ్రూ దేశానికి చేసిన సేవలను స్మరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ:భారత తొలి ప్రధానమంత్రి, భారతరత్న పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు ఆధునిక భారత నిర్మాణ శిల్పిగా దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. స్వాతంత్ర్యం అనంతరం దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపించి, పారిశ్రామిక రంగం, విద్యా వ్యవస్థ, శాస్త్ర సాంకేతిక రంగాలకు



బలమైన పునాదులు వేసిన మహానేత నెహ్రూ గారేనని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు, దేశ ఐక్యతకు ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని పేర్కొన్నారు. చిన్నారులపై ఆయనకున్న అపారమైన ప్రేమ కారణంగానే దేశవ్యాప్తంగా బాలల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.దేశ అభివృద్ధి, సెక్యులర్ భావజాలం, సామాజిక సమానత్వం కోసం నెహ్రూ గారు చేసిన కృషి నేటి తరానికి ఆదర్శమని అన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు లింగంపల్లి కనకరాజు,ఐనాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ చింతల పరశు రాములు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏర్పుల రాజు, మండల యూత్ కాంగ్రెస్ సెక్రెటరీలు ఉప్పల వంశీకృష్ణ, ఎనిశెట్టి కిరణ్, గౌరయపల్లి యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లా మురళీ, టౌన్ ఉపాధ్యక్షులు గొదల నవీన్, లింగంపల్లి మహేష్, బొచ్చు కిషన్, ఎలా సత్యనారాయణ, మాట్లా శ్రీనివాస్,సార్ల కొల్ బాయ్ కనకయ్య, దుర్గయ్య,తాళ్ళపల్లి కనకయ్య,సిలివేరు మల్లేశం, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ చింతల రమేష్ మరియు నాయకులు కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బాలసదనం ప్రారంభానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెండింగ్ భూ భారతి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి**

**పెద్దపల్లి: మే,27(తెలంగాణ వాణి ప్రతినిధి )**
మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాల సదనం ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సుల్తానాబాద్‌లోని బాలసదనం, వృద్ధాశ్రమం, తహసీల్దార్ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మే 29న ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చేతుల మీదుగా బాలసదనం ప్రారంభోత్సవం నిర్వహించనున్న నేపథ్యంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బాలసదనం నిర్వహణ ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, చిన్నారులకు సౌకర్యవంతమైన భద్రమైన వాతావరణం కల్పించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వృద్ధాశ్రమాన్ని పరిశీలించిన కలెక్టర్ అక్కడి వసతులు, ఆహారం, పరిశుభ్రతపై వివరాలు తెలుసుకున్నారు. వృద్ధులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సేవలు అందించాలని అధికారులకు సూచించారు.



సుల్తానాబాద్ తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ, పెండింగ్‌లో ఉన్న భూ భారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. మీ సేవా ద్వారా వివిధ ధృవపత్రాల కోసం వచ్చే దరఖాస్తులను సకాలంలో స్క్రూటినీ పూర్తి చేసి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.తహసీల్దార్ కార్యాలయంలో మధ్యవర్తులకు ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేసిన కలెక్టర్, ప్రజలు తమ సమస్యలను నేరుగా తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజలకు సత్వర సేవలందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ పర్యటనలో బి.డబ్ల్యూ.ఓ. వేణుగోపాల్, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరోద్దీన్, తదితర అధికారులు పాల్గొన్నారు.







## వరుణుడి ఆగ్రహానికి ఆగమైన వడ్లు గాలి బీభత్సానికి విరిగి పడిన చెట్లు

**రాజపేట మే: 27(తెలంగాణ వాణి విలేకరి)**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంలో నిన్న రాత్రికి వచ్చిన వర్షానికి వేచిన గాలి దుమారానికి గ్రామంలో చెట్లు విరిగిపడ్డాయి. వర్షానికి కళ్ళల్లో వేసిన ఓట్లు మొత్తం నానిపోయినాయి. నానిపోయిన వడ్లను చూసి రైతులు దుఃఖంలో మునిగిపోయారు. విరిగిన చెట్లు కరెంటు తీగలపై పడి రాత్రి నుండి తెల్లవారే వరకు కూడా కరెంటు లేక నానా బాధలు పడ్డారు. గాలి దుమారానికి మామిడి కాయలు మొత్తం నేలరాలిపోవడంతో రైతు విలవిలలాడాడు. విద్యుత్ స్తంభాలు కూడా నేల కొరిగాయి

## గడ్డపోతారం మున్సిపాలిటీలో 15 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే జీఎంఆర్



**పటాన్ చెరు, మే 27, (తెలంగాణ వాణి రిపోర్టర్):**
పటాన్ చెరు నియోజకవర్గంలో నూతనంగా ఏర్పడిన ప్రతి మున్సిపాలిటీని అభివృద్ధిలో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నామని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం గడ్డ పోతారం మున్సిపల్ పరిధిలోని మాదారం, లక్ష్మీపతి గూడెం, వావిలాల, గడ్డ పోతారం, అల్లి నగర్, కిష్టాయపల్లి, ఖాజీపల్లి, జిఎంఆర్ కాలనీలలో 15 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు స్థానిక మున్సిపల్ పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ వెంకట రామయ్య, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు.

## ఘనంగా రమాబాయి అంబేద్కర్ వర్ధంతి.

### -సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ -



**కోహెడ :మే 27(తెలంగాణ వాణి విలేకరి)**
సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రంలో మాత రమాబాయి అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా సామాజిక కార్యకర్త డాక్టర్ వేల్పుల శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ విజయం వెనుక మాతా రమాబాయి పాత్ర ఎంతో కీలకంగా ఉందన్నారు.అంబేద్కర్ చదువులకు డబ్బులు అవసరం ఉంటే కుమారుని ఆరోగ్యం బాగాలేని సమయంలోనూ అంబేద్కర్ చదువుకు డబ్బులు పంపించి చదువులు కొనసాగించేలా చొరవచూపిన గొప్ప త్యాగశీలి అన్నారు.బాబాసాహెబ్ చేపట్టిన ఉద్యమంలో ఎక్కడ ఆటంకాలు కలుగకుండా సహకరించిన గొప్ప మహిళ అన్నారు.కార్యక్రమంలో సామాజిక కార్యకర్త పిడిశెట్టి రాజు ప్రజా రాజ్యాధికార పార్టీ నాయకులు మంతిని శ్రీకాంత్ తోట చంద్రయ్య రజిత బాబు పోచమ్మ తదితరులు ఉన్నారు.

## తెల్లాపూర్ సమస్యల పరిష్కారానికి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసిన చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి



**తెల్లాపూర్ మే 27 (తెలంగాణ వాణి)**
తెల్లాపూర్ డివిజన్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పోరాడుతున్న కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చిలకమర్రి ప్రభాకర్ రెడ్డి మరోసారి తన నాయకత్వాన్ని చాటుకున్నారు. రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి డివిజన్‌లో నెలకొన్న ప్రధాన సమస్యలను వివరించి, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజల అవసరాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడంలో ఎప్పుడూ ముందుండే ప్రభాకర్ రెడ్డి, తెల్లాపూర్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. డివిజన్ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్న ఆయన నాయకత్వంపై స్థానిక ప్రజల్లో విశ్వాసం మరింత పెరుగుతోంది. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, జాశివ, సంతోష్ తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

## పంచాయతీ పేరుతో డబ్బులు డిమాండ్

### బెదిరించి డబ్బులు వసూలు చేసిన ఇద్దరిపై కేసు నమోదు

### ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ సీఐ కె నరేష్ కుమార్

**ఇచ్చోడ మే 27(తెలంగాణ వాణి)**




ఇచ్చోడ మండలంలోని సిరిచల్మ గ్రామానికి చెందిన రాజారపు సందీప్ అనే వ్యక్తి ఇచ్చోడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మేరకు ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎస్హెచ్ఓ కె నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, బాధితుడికి ఒక మహిళతో అక్రమ సంబంధం ఉండగా ఆ విషయం ఆమె భర్తకు తెలిసింది. అనంతరం గ్రామానికి చెందిన అబ్దుల్ అజీమ్, కాలా రవీందర్ కలిసి పంచాయతీ నిర్వహించి, గ్రామంలో విషయం బయటపడితే పరువు పోతుందని, సమస్యను పరిష్కరించాలంటే రూ.1,50,000/- ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించడంతో భయాందోళనలకు గురైన బాధితుడు తన సోదరుడు ద్వారా రూ.50,000/- నగదును వారికి అందజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నాడు.బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కె నరేష్ కుమార్ తెలిపారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని బెదిరింపులు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ప్రతి కార్యాలయంలోనూ మహిళలకు రక్షణ కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మే : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మహిళా ఉద్యోగులు తమ హక్కులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా పిలుపునిచ్చారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" మహిళా వారోత్సవాలలో భాగంగా బుధవారం జడ్పీ సమావేశ మందిరంలో మహిళా సంక్షేమ శాఖ, ఉమెన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో 'పోష్ యాక్ట్ పై ప్రత్యేక అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడం చట్టప్రకారం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. 10 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది సిబ్బంది పనిచేసే ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలో తప్పనిసరిగా 'అంతర్గత ఫిర్యాదుల కమిటీ' ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఒకవేళ ఏ చిన్న కార్యాలయంలోనైనా ఈ కమిటీ అందుబాటులో లేకపోతే, జిల్లా స్థాయిలోని లోకల్ కంప్లైంట్ కమిటీ ద్వారా బాధితులకు న్యాయం




జరిగేలా విచారణలు చేపడతామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే మెజారిటీ ప్రభుత్వ విభాగాలు కేంద్ర ప్రభుత్వ 'షీ-బాక్స్' పోర్టల్‌లో తమ వివరాలను నమోదు చేసుకున్నాయని, ఇంకా పెండింగ్‌లో ఉన్న శాఖలు ఏవైనా ఉంటే తక్షణమే ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఈ కమిటీల పనితీరును రాష్ట్ర, జాతీయ మహిళా కమిషన్లు నిరంతరం పర్యవేక్షిస్తుంటాయని వివరించారు. మహిళా ఉద్యోగులకు తమ హక్కులపై పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, దురదృష్టవశాత్తూ ఏవైనా వేధింపులు ఎదురైతే ఎక్కడ, ఎలా ఫిర్యాదు చేయాలో తెలియజేసేలా ప్రతి ఆరోగ్య కేంద్రం, ఎంపీడీవో, ఏంఆర్పి కార్యాలయం, అన్ని జిల్లా స్థాయి విభాగాల్లోని స్పష్టంగా కనిపించే ప్రదేశాలలో ఫ్లెక్సీలు లేదా కలర్ పోస్టర్లను ప్రదర్శించాలని ఆదేశించారు. దీనిపై తీసుకున్న చర్యల తాలూకు నివేదికను త్వరలోనే జిల్లా సంక్షేమ అధికారికి సమర్పించాలన్నారు. బాధితులు అధైర్యపడకుండా టోల్ ఫ్రీ నెంబర్ 181, షీ-బాక్స్ పోర్టల్ లేదా నేరుగా రాతపూర్వక ఫిర్యాదుల ద్వారా తమ సమస్యలను కమిటీల దృష్టికి తీసుకురావచ్చని ఈ సదస్సు ద్వారా వివరించారు. అనంతరం మహిళా ఉద్యోగుల హక్కులు, రక్షణ మార్గదర్శకాలతో పోష్ యాక్ట్ ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీఓ రవీందర్, డి.ఎం. ఎఫ్. ఓ. డా.నరేందర్, డివైఎస్ఓ శ్రీనివాస్, డిఎస్సీడివో సునీత కుమారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, ఎల్పి కమిటి చైర్ పర్సన్ భవన సింగ్, జడ్పీ సీఈఓ రవి, కోఆర్డినేటర్ యశోద, వివిధ శాఖల అధికారులు, ఇంటర్నల్ కమిటి మెంబెర్స్, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

### మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు

**నిర్మల్, మే:27(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు.కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు."నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు. అంతకుముందు కలెక్టర్



జాప్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐలాపూర్ గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దుతా

### సర్పంచ్ పీరీల సురేష్

**కన్నాయిగూడెం,మే27 (తెలంగాణ వాణి)**
ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని ఐలాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో "బాల్య వివాహ రహిత గ్రామపంచాయతీ" ఎంపిక కార్యక్రమమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇట్టి కార్యక్రమానికి కన్నాయిగూడెం ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.పుష్పవతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.పుష్పవతి మాట్లాడుతూ బాల్య వివాహాల నిషేధం యొక్క ప్రాముఖ్యతను గ్రామ ప్రజలకు వివరించారు. 18 సంవత్సరాల నిండకుండా అమ్మాయికి 21 సంవత్సరాల నిండకుండా అబ్బాయికి వివాహం చేస్తే దానిని బాల్య వివాహం అంటారని, ఇలా చేయడం చట్టరీత్యా నేరమని, బాధ్యులకు 2 సం.లు జైలు శిక్ష మరియు 1 లక్ష రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎన్. హరికృష్ణ మాట్లాడుతూ ముఖ్యంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక, 99 రోజుల ప్రత్యేక కార్యచరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం ఈ మే నెల 25 తారీఖు నుండి 30వ తారీఖు వరకు మహిళా సంక్షేమ



వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగా బాల్య వివాహ రహిత తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా బాల్య వివాహ రహిత గ్రామాలను ఎంపిక చేసే కార్యక్రమం జరుగుతుందని, ఆ ప్రక్రియలో భాగంగా మన ములుగు జిల్లాలో గత రెండు సంవత్సరాల నుండి బాల్యవివాహాలు నమోదు కానీ గ్రామాలను గుర్తించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే నేడు ఐలాపూర్ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా" ఎంపిక చేసి గ్రామ సభల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ గ్రామ పంచాయతీని "బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీగా" కొనసాగించడానికి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. గ్రామ స్థాయి బాలల పరిరక్షణ కమిటీ (ఎజూజ) సభ్యులకు బాల్య వివాహ రహిత గ్రామ పంచాయతీ నిర్మాణంలో వారి బాధ్యతలు మరియు విధుల గురించి అవగాహన కల్పించారు. అలాగే గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై వివిధ రకాల వేధింపుల నిర్మూలనతో గ్రామాన్ని బాలలకు స్నేహపూర్వకంగా మార్చడంలో ఎజూజ సభ్యుల బాధ్యతలపై అవగాహన కలిగించారు. అత్యవసర పరిస్థితుల్లో పిల్లలకు సహాయం అందించేందుకు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. అనంతరం ఐలాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పీరీల సురేష్ మాట్లాడుతూ ఐలాపూర్ గ్రామాన్ని బాలల స్నేహపూర్వక గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఎజూజ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సభ్యులు మరియు అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేస్తామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి ఎలాగైతే ఒక్క బాల్య వివాహం కూడా మా గ్రామ పంచాయతీ పరిధిలో నమోదు కాలేదో అదేవిధంగా రాబోయే రెండు సంవత్సరాల వరకు 100 శాతం బాల్య వివాహాలు జరగకుండా మేమంతా కృషి చేస్తామని, ఈ క్రమంలో తప్పకుండా శిశు సంక్షేమ శాఖ అధికారుల సహకారం కూడా తీసుకుంటామని తెలిపారు

## బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా

- **బాల్య వివాహ రహిత ములుగు జిల్లాగా తీర్చిద్దాలి**
- **బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ సహకరించాలి**
- **జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**

**ములుగు,మే27(తెలంగాణ వాణి):**
బాల్య వివాహాలను అరికడితేనే బాలికల భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని,అందరూ కలిసి సమిష్టిగా ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని,ప్రతి వివాహానికి ముందు వయస్సు నిర్ధారణ తప్పనిసరిగా చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు పిలుపునిచ్చారు. చదువు,ఆరోగ్యం, స్వేచ్ఛను కాపాడాలంటే బాల్య వివాహాలకు పూర్తిగా చెక్ పెట్టాల్సిన అవసరం ఉందన్నారు.99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ములుగు జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో "బాల్య వివాహం బతుకు ఆగం" నినాదంతో



బాల్య వివాహాల నిర్మూలనపై బుధవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల బాలికలు విద్య, ఆరోగ్యం, హక్కులు, స్వేచ్ఛను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆడపిల్లలకు సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.బాల్య వివాహాల సమాచారం ముందుగా తెలిసే అవకాశం పురోహితులు, ఖాజీలు, పాస్టర్లు, టెంట్ హౌస్ నిర్వాహకులు, ఫోటోగ్రాఫర్లకు ఎక్కువగా ఉంటుందని, వారు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి బాల్య వివాహాలను అడ్డుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో సమాచారం ముందుగానే తెలిసే అవకాశం ఉన్నందున ప్రజల సహకారం ఉంటే జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. గ్రామస్థాయి నుంచి బాల్య వివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కల్పించి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. బాలికల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని,చిన్న వయస్సులో వివాహాలు జరగడం వల్ల ఆరోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.బాల్య వివాహాల నిర్మూలనలో అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### రైతులకు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే.

### రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**పెద్దపల్లి :మే, 27(తెలంగాణ వాణి ప్రతినిధి )**
పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలో రైతులకు పచ్చి రొట్టె విత్తనాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 50 శాతం సబ్సిడీపై జీలుగు, జనుము తదితర పచ్చి రొట్టె విత్తనాలను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మకాన్ సింగ్ చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరుతో రైతులకు అందాల్సిన పలు సబ్సిడీలను నిలిపివేసిందని విమర్శించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి రైతులకు రుణమాఫీతో పాటు వ్యవసాయ పనిముట్లపై సబ్సిడీలు, నాణ్యమైన విత్తనాలను పెద్ద ఎత్తున అందజేస్తోందని తెలిపారు. అలాగే కొయ్యకాలు కాలబెట్టడం వల్ల కలిగే అనర్థాలపై పోస్టర్‌ను ఆవిష్కరించి రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ కొయ్యలకు నిప్పు పెట్టవద్దని సూచించారు. వ్యవసాయ అధికారి బండి కుమార్ మాట్లాడుతూ వరి సాగుకు ముందు జనుము, జీలుగు వంటి పచ్చి రొట్టె పంటలను సాగు చేసి భూమిలో కలియదున్నితే భూసారం పెరగడంతో పాటు పంట దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఏఎంసీ చైర్మన్, కన్నాల సింగిల్ విండో చైర్మన్, ఏవో, ఎంపీడీవో, ఎస్‌హెచ్‌వో, వివిధ గ్రామాల సర్పంచులు, ముఖ్య నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

**శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర**

**కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి)**



బక్రీద్ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ముస్లిం సమాజానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈద్-ఉల్-అధా త్యాగానికి, భక్తి విశ్వాసాలకు ప్రతీక అని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. మహ్మద్ ప్రవక్త బోధించిన మానవత్వం, ప్రేమ, శాంతి, సమానత్వం, దయ, కరుణ, క్షమాగుణాలు ఎల్లప్పుడూ ప్రపంచ మానవాళికి ఆచరణీయం, అనుసరణీయం అని ఎంపీ రవిచంద్ర అన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని ధర్మాలను సమదృష్టితో గౌరవించారని, మహమూద్ అలీకి ఉప ముఖ్యమంత్రి పదవితో పాటు హోంశాఖ కేటాయించి సముచిత గౌరవం ఇచ్చారని గుర్తు చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో మైనారిటీల సంక్షేమానికి పలు పథకాలు విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. షాదీ ముబారక్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు రూ. 1,00,116 ఆర్థిక సాయం, ప్రత్యేక గురుకులాల ద్వారా నాణ్యమైన విద్య అందించడంతో బాల్య వివాహాలు గణనీయంగా తగ్గాయన్నారు. అనాథ బాలబాలికల కోసం నాంపల్లిలోని "అనీస్-ఉల్-గుర్బా" భవన నిర్మాణానికి నిధులు విడుదల చేశారని చెప్పారు.

విదేశాలలో ఉన్నత విద్య కోసం "చీఫ్ మినిస్టర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్" కింద రూ. 20 లక్షల చొప్పున సాయంతో పాటు విమాన టిక్కెట్ ఉచితంగా అందించారని, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం కార్లు, వ్యాన్లు, ఆటోలు ఇచ్చారని వివరించారు. రంజాన్ మాసంలో ప్రార్థనా స్థలాల మరమ్మతులకు నిధులు, పేదలకు దుస్తులు, 10,000 మంది ఇమాంలు, మోజన్లకు నెలకు రూ. 5,000 గౌరవ వేతనం ఇచ్చారని, ఎల్బీ స్టేడియంలో అధికారికంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసేవారని తెలిపారు. కేసీఆర్ పాలనలో శాంతిభద్రతలు సజావుగా ఉండి గంగా-జమున తహజీబ్ సంస్కృతి వెల్లివిరిసిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. పండుగను కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో ప్రశాంతంగా జరుపుకోవాలని, అల్లాహ్ అనుగ్రహంతో అందరి జీవితాలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ తెలంగాణతో పాటు దేశ, విదేశాల్లో ఉన్న తెలంగాణ ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

## కాళేశ్వరంలో పుష్కర స్నానం అవధూత గిరి మహారాజు

**మహాదేవపూర్ మే 27 తెలంగాణ వాణి**



సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్, పీఠాధిపతి, శ్రీ దత్త గిరి మహారాజ్ ఆశ్రమం, బర్డీ కాళేశ్వరానికి విచ్చేసి సరస్వతి నదిలో పుణ్యస్నానం ఆచరించారు. త్రివేణి సంగమం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులకు, భక్తులకు ఆశీర్వచనం చేసారు. ఆలయం తరఫున స్వామివారి శేష వస్త్రాలతో మహారాజ్ స్వామీజీకి అందించారు . ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సలహాదారు గోవింద హరి ఆలయ ఈవో ఎస్ మహేష్, మోహన్ శర్మ  చైర్మన్ , ధర్మకర్తలు వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

## భద్రాచలం నూతన డీఎస్పీ అరుణ్ కుమార్‌కు ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సత్కారం




**భద్రాచలం, మే 27 (తెలంగాణ వాణి)**

భద్రాచలం సబ్ డివిజన్ నూతన డీఎస్పీ అరుణ్ కుమార్‌ను ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. డీఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఆయనకు శాలువా కప్పి, భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి వారి జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ అరుణ్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో మీడియా కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ప్రజలకు వాస్తవ సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో మీడియా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసులు, మీడియా పరస్పర సహకారంతో సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు కుప్పాల నాగరాజు, అధ్యక్షులు పోకల శ్రీనివాస్, సెక్రటరీ బాల కిరణ్‌తో పాటు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కష్టించి చదవండి- లక్ష్యాన్ని సాధించండి



**మందమర్రి మే 27 (తెలంగాణ వాణి విలేకరి)**

విద్య ద్వారానే సమాజం లొ గౌరవం దక్కుతుందని, కష్టించి చదవండి ఎన్నుకు న్న లక్ష్యాన్ని సాధించండ ని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి విద్యార్థు లకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యశి స్తు పది పరీక్షలలో ఉత్తమ మార్కు లను సాధించిన విద్యార్థి ని, విద్యార్థులకు బుధవా రం అందుగుల పేట లోని శ్రీ కన్వేన్షన్ హాల్ లొ అభినందన కార్యక్రమం నిర్వహించారు, ఈ సంద ర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి వివేక్ విద్యార్థులను సన్మానించి అభినం దించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వాళ్లే ఎక్కువగా టాపర్స్ గా నిలిచారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారం లోకి వచ్చాక 50 వేల టీచర్ల భర్తీ చేసింద ని,రాష్ట్ర వ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రే టెడ్ స్కూల్స్ స్థాపించడం జరుగుతుందని అన్నారు. చెన్నూరు నియోజకవర్గం లో పాఠశాలల అభివృద్ధికి స్పెషల్ ఫండ్స్ కేటాయించి అభివృధి చేస్తున్నామని అన్నారు. విశాఖ చారిట బుల్ ట్రస్ట్ ద్వారా మహిళ ల కోసం టాయిలెట్స్ కట్టించడం జరిగిందని, విద్య కోసం ఎన్ని నిధులు అయినా కేటాయిస్తామని మాకు నిధులు కావాలని నాతో ఫైట్ చేయాలని అన్నారు. విశాఖ చారిట బుల్ ట్రస్ట్ ద్వారా బెంచీ లు,బోర్ వెల్స్ వేశామని విద్య ప్రతి ఒక్కరి హక్కు అని, అది స్వేచ్ఛను, ఆలోచనా శక్తిని ఇస్తుందని ఇది అంబేద్కర్ ఆలోచన అని అన్నారు. చెన్నూరు లో ఏ టి సి సెంటర్ ను నిర్మిస్తున్నామని అందులో చదువుకుంటున్న స్టూడెంట్స్ కి రెండు వేల రూపా యల స్కాలర్ షిప్ అందిస్తున్నామని అన్నారు. విద్యార్థులు మంచిగా చదువుకుని తల్లి తండ్రుల ఆశయాల ను కొనసాగించాలని అన్నారు. ఇప్పటి వరకు రోడ్లు, డ్రైనేజీలు అభివృ ధి పై దృష్టి పెట్టానని ఇక నుంచి విద్యా వైద్యం పై ఫోకస్ పెడుతానని అన్నారు. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షు లు రఘునాథ రెడ్డి, డి ఇ ఓ యాదయ్య, ఎం ఇ ఓ రమేష్ విద్యార్థులు, తల్లి తండ్రులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతః రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- తాళం వేసిన ఇళ్లే టార్గెట్‌గా దేశవ్యాప్తంగా చోరీలకు పాల్పడిన కరడుగట్టిన నేరస్తులు.
- వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

**ఆదిలాబాద్, మే : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తాళం వేసిన ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలకు పాల్పడుతున్న అంతః రాష్ట్ర దొంగల ముఠాను ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీసులు చాకచక్యంగా అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

నిందితుల వివరాలు

1. జైచంద్, తండ్రి గోకుల్ చంద్, వయస్సు 33 సంవత్సరాలు, వృత్తి ఫోన్ బిజినెస్, నివాసం ఇంద్రా క్యాంప్, త్రిలోక్‌పురి, ఈస్ట్ ఢిల్లీ.
2. ప్రేమ్ షాలిక్‌రామ్ ఖత్రి, తండ్రి షాలిక్‌రామ్, వయస్సు 35 సంవత్సరాలు, నివాసం నవ కన్యా నగర్, భారత్‌వాడా పాండి, నాగపూర్, మహారాష్ట్ర.
3. సతేంద్ర గుప్తా, తండ్రి రాజ్‌బహదూర్ గుప్తా, వయస్సు 41 సంవత్సరాలు, నివాసం రాజ్‌నగర్, భిల్‌గావ్, నాగపూర్, మహారాష్ట్ర.

కేసు వివరాలలో




ఈ నెల 23వ తేదీన ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతినగర్ ప్రాంతంలో తాళం వేసి ఉన్న ఇంటిలో జరిగిన చోరీ కేసును పోలీసులు సవాల్‌గా తీసుకొని సీసీటీవీ ఫుటేజీలు, సాంకేతిక ఆధారాలు, అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టి విచారణ చేపట్టారు.

దర్యాప్తులో భాగంగా ఈ ముగ్గురు నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలో దొంగలించిన స్విఫ్ట్ డిజైర్ కారుకు ఫేక్ నెంబర్ ప్లేట్లు అమర్చడంతో పాటు ఫేక్ ఫాస్ట్ ట్యాగ్ ఉపయోగించి రాష్ట్రాల మధ్య సంచరిస్తూ పోలీసులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేసినట్లు గుర్తించారు. నిందితులు ఈ నెల 23వ తేదీన రాత్రి ఆదిలాబాద్ పట్టణానికి చేరుకొని శాంతినగర్ ప్రాంతంలో చోరీకి పాల్పడిన తర్వాత అదే రాత్రి ఆర్మూర్ ఇందలవాయి బస చేసి, మరుసటి రోజు కామారెడ్డి జిల్లాలో చోరీకి పాల్పడినట్లు విచారణలో వెల్లడైంది. అనంతరం 25వ తేదీన హైదరాబాద్ ప్రాంతంలో సంచరించి, 26వ తేదీన వరంగల్ కమిషనరేట్, కాజీపేట పరిధిలో తాళం వేసి ఉన్న రెండు ఇళ్లలో భారీ చోరీలకు పాల్పడ్డారు. ఈ ముగ్గురు నిందితులు గతంలో హత్య, హత్య యత్నం, రాబరీ, చైన్ స్నాచింగ్ తదితర తీవ్రమైన నేరాలలో కూడా పాల్గొన్న కరడుగట్టిన నేరస్తులుగా, ఎన్నో సార్లు జైలుకు వెళ్లినట్టు గుర్తించడం జరిగింది. ఈ నిందితులను ఈరోజు ఉదయం 8 గంటలకు స్థానిక సిసిఐ ఎక్స్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా ఆపకుండా పారిపోతున్న సమయంలో వెంబడించి పట్టుకున్నట్లు తెలిపారు. దొంగతనం చేసిన బంగారం విలువ ప్రస్తుతం బహిరంగ మార్కెట్లో రూ 46,46,600 లక్షల విలువ చేస్తుందని తెలిపారు. ఈ అంతః రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేసి భారీ మొత్తంలో చోరీ సొత్తును రికవరీ చేయడంలో కీలక పాత్ర పోషించిన సీఐ సునీల్ కుమార్, ఎస్ఐలు అశోక్, సంజయ్, రమేష్, హనుమంతు, సట్ల శ్రీను, జాకీర్, ఆర్ఎస్ రమేష్, రుక్మారెడ్డి, రాహత్ ఐటి కోర్ సిబ్బంది ఆర్ఎస్ఐ గోపి, కానిస్టేబుల్ త్రిశూల్ ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మీడియా సమావేశంలో ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి, వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి. సునీల్ కుమార్, ఆర్.ఎస్.ఐ గోపి, ఎస్ఐలు అశోక్, సంజయ్ మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే సమాజ ప్రగతి సాధ్యం:జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, మే : 27 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**

మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే సమాజం వేగంగా అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మహిళా వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ గ్రామీణ మండలం పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో నిర్వహించిన మండల సమాఖ్య సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, మహిళలు కేవలం గృహిణులుగానే పరిమితం కాకుండా, ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' ద్వారా అర్హులైన ప్రతి మహిళకు, స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వ రాయితీలు, రుణాలు సకాలంలో అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని స్పష్టం



చేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ రుణాలను మరింత సులభతరం చేస్తామని, వారు ఆర్థిక స్వాలంబన సాధించేందుకు అన్ని విధాలా చేయూతనిస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలను చైతన్యపరచడంలో, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో మండల సమాఖ్యలు కీలక పాత్ర పోషించాలని సూచించారు. సర్వసభ్య సమావేశాలు కేవలం చర్చలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో ప్రగతికి బాటలు వేసేలా కార్యాచరణ రూపొందించుకోవాలని కోరారు. సమాజంలో ఇంకా అక్కడక్కడా కొనసాగుతున్న బాల్యవివాహాలను అరికట్టడంలో మహిళా సంఘాలు చొరవ చూపాలని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించేలా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని అన్నారు. మహిళల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తోందని, మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు అన్ని రకాల మౌలిక వసతులు, మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళా సంఘాల ప్రతినిధులను కలెక్టర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ రవీందర్ రాథోడ్, అధికారులు, మండల సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, వివిధ గ్రామాల విఓఏలు, అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు

- రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- పాఠశాలలు,వసతి గృహాల పరిసరాలలో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు
- మాదకద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స
- పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు

**ములుగు,మే27(తెలంగాణ వాణి):**

మాదకద్రవ్యాల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు 'బ్లైండ్ స్పాట్స్'పై ప్రత్యేక దృష్టి సారించాలని,పాఠశాలలు,వసతి గృహాల పరిసరాల్లో మాదక ద్రవ్యాల విక్రయాలు జరగకుండా చర్యలు చేపట్టాలని, మాదక ద్రవ్యాలకు బానిసైన వారికి డి-అడిక్షన్ కేంద్రంలో చికిత్స అందించాలని,పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు బుధవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జితో కలిసి నార్కోటిక్ మత్తు పదార్థాలు,మాదకద్రవ్యాల నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నిషేధిత మాదకద్రవ్యాల సరఫరా, క్రయ విక్రయాలపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యంగా జిల్లా,రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని, అనుమానిత ప్రాంతాలు, దుకాణాలు ,గోదాములు, రహదారుల వద్ద పోలీసు జాగిలాలతో నిరంతరం తనిఖీలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలలు ,కళాశాలలు,వసతి గృహాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రత్యేక సదస్సులు ఏర్పాటు చేయాలని



సూచించారు. మాదకద్రవ్యాలపై సమాచారం అందించేందుకు ప్రజలు డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్‌ను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఎక్కడైనా మాదకద్రవ్యాల విక్రయాలు, రవాణా, అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఇన్ఫర్మేషన్ టోల్ ఫ్రీ నెంబర్ 1908 కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు. మాదకద్రవ్యాలకు బానిసైన వ్యక్తులను గుర్తించి వారికి సరైన కౌన్సెలింగ్ అందించడంతో పాటు ములుగు ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. కుటుంబ సభ్యులు కూడా బాధితులను పునరావాసం దిశగా ప్రోత్సహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరిగే ప్రమాదకర ప్రాంతాలు, మూల మలుపులను 'బ్లైండ్ స్పాట్స్'గా గుర్తించి తక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

## జైత్రం నాయక్ తండా గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

- 50 మంది సిబ్బందితో ఉదయం 6 గంటల నుండి 10 వరకు తనిఖీలు
- మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి
- ఉట్నూర్ ఏఎస్పీ సాయి రూత్విక్ ఐపీఎస్

**ఉట్నూర్, మే 27 (తెలంగాణ వాణి)**

ప్రజల రక్షణ, సంరక్షణ సక్రమంగా నిర్వహించడానికి కమ్యూనిటీ కాంటాక్ట్ (కార్డెన్ అండ్ సెర్చ్) లను నిర్వహించడం జరుగుతుందని ఉట్నూర్ ఏఎస్పీ సాయి రూత్విక్ ఐపిఎస్ తెలిపారు. ఉట్నూర్ మండలంలొ జైత్రం నాయక్ తండా గ్రామం ఉదయం లొ 6 గంటల నుండి 10 గంటల వరకు 50 మంది సిబ్బందితో కమ్యూనిటీ కాంటాక్ట్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సరైన ధ్రువ పత్రాలు లేనటువంటి 47 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తనిఖీలలో 60 లీటర్ల గుడుంబా, 4 దేశీదారు, 64 లిక్కర్ బాటిల్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని, అన్నారు. ఈ సందర్భంగా ఉట్నూర్ ఏఎస్పీ ప్రజలతో మాట్లాడుతూ గంజాయి, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా,







దొంగతనాలు, దోపిడీలు చేయకుండా సత్ ప్రవర్తన తో ఉండాలని అన్నారు. దొంగతనాలు చేసేవారి, నేరాలు చేసే వారి సమాచారం పోలీసులకు అందజేయాలని కాలనీకి మంచి పేరు తీసుకువచ్చేలా కృషి చేయాలని తెలిపారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండి చదువుపై ఆసక్తి పెంచేలా తల్లిదండ్రులు కృషి చేయాలని, దొంగతనాలు అసాంఘిక కార్యకలాపాలు చేయకుండా పర్యవేక్షించాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండాలని, ముఖ్యంగా ట్రాక్టర్ డ్రైవర్లు రోడ్డుపై వాహనాలు నడిపే సమయంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ, రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సక్రమంగా వాహనాలను నడుపుతూ ఉండాలని తెలిపారు. వాహనాలను వితౌట్ నంబర్ ప్లేట్ నడపడం, లైసెన్సు లేకుండా నడపడం చట్టరీత్య నేరంగా పరిగణించబడుతుందని అలాంటి చేయకుండా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉట్నూర్ సీఐ మాడవి ప్రసాద్, నార్నూర్ సీఐ అంజమ్మ, ఉట్నూర్ ఎస్ఐ విజయ్,ఇంద్రవెల్లి ఎస్ఐ సాయన్న, నేరడి గొండ ఎస్ఐ శ్రీకాంత్, నార్నూర్ ఎస్ఐ శ్రీసాయి, ఏఎస్సై లక్ష్మణ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.బి



## ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

**భద్రాచలం, మే 27 (తెలంగాణ వాణి)**

బక్రీద్ పండుగను జరుపుకుంటున్న ముస్లిం కుటుంబాలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఏజెన్సీ ఏరియాలోని మారుమూల మండలాల ఆదివాసి గ్రామాల లోనీ ఆదివాసి గిరిజనులకు, అధ్యాపకులకు, విద్యార్థిని, విద్యార్థులకు సేవలందిస్తున్న ముస్లిం ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింలు ఘనంగా బక్రీద్ పండుగ జరుపుకుంటారని తెలిపారు. రంజాన్ తర్వాత వచ్చే రెండో అతిపెద్ద పండుగ బక్రీద్ పండుగ అని ఆయన అన్నారు. త్యాగాలకు ప్రతీ కగా చెప్పే బక్రీద్ పండుగను ముస్లింలు కుటుంబాలు భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా జరుపుకోవాలని ఆయన కోరారు.

## 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువు విత్తనాల పంపిణీ!



**కొమురవెల్లి (తెలంగాణ వాణి ప్రతినిధి) మే.27**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు 50 శాతం సబ్సిడీపై పచ్చిరొట్ట ఎరువు జనుము మరియు జీలుగా విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో కొమురవెల్లి క్లస్టర్ ఏఈవో రవళి మరియు మర్రిముచ్చాల క్లస్టర్ ఏఈఓ భాస్కర్ రెడ్డి రైతుల ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్‌బుక్ జిరాక్స్ ప్రతులను పరిశీలించి ఆన్‌లైన్ నమోదు ప్రక్రియ పూర్తి చేసి పర్మిట్ స్లిప్పులను పంపిణీ చేశారు. అనంతరం రైతులు ఆగ్రోస్ సెంటర్‌లో సబ్సిడీ విత్తనాలను పొందే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ రైతులు పచ్చిరొట్ట ఎరువులను వినియోగించడం ద్వారా భూమి సారవంతత పెరిగి దిగుబడులు మెరుగుపడతాయని తెలిపారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కాగా జనుము విత్తనాలు 40 కిలోల బ్యాగ్ రూ.3110 ధర కాగా, జీలుగా విత్తనాలు 30 కిలోల బ్యాగ్ రూ.2452 ధరతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత యోగ, మెడిటేషన్‌ను గ్రామ ప్రజలు సద్వినియోపరుచుకోవాలి

**పతాంజలి యోగ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పల్సం పాపయ్య గౌడ్**



**చౌటుప్పల్, మే 27 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**

చౌటుప్పల్ మండలం లోని ఎస్ లింగోటం గ్రామంలో సర్వేజనా సుఖినోభవంతు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత యోగ, మెడిటేషన్ సెంటర్ను విద్యార్థులు, గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పతాంజలి యోగ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పల్సం పాపయ్య గౌడ్ బుధవారం ఒక పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. వేసవిదృష్ట ఈ అవకాశాన్ని విద్యార్థులు విరివిగా ఉపయోగించుకోవాలన్నారు. యోగాతో ఆరోగ్యం పది కాలాలపాటు పదిలంగా ఉంటుందన్నారు.

## వడదెబ్బతో వృద్ధుడు మృతి

**టేకులపల్లి మండలంలో విషాదం**



**టేకులపల్లి,మే 27 (తెలంగాణ వాణి)**

తీవ్రమైన ఎండల కారణంగా వడదెబ్బ తగిలి ఒక వృద్ధుడు మృతి చెందిన విషాద సంఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం సులానగర్ గ్రామానికి చెందిన సూరేపల్లి జయరామయ్య (62)గత కొన్ని రోజులుగా జిల్లాలో తీవ్రంగా కొడుతున్న వేసవి ఎండల తీవ్రతకు గురయ్యారు. ఎండల వల్ల తీవ్ర అస్వస్థతకు లోనైన ఆయన, నిన్న కొత్తగూడెం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం వైద్యులు సూచించిన మందులు తీసుకుని ఇంటికి తిరిగి వచ్చారు. అయితే,ఇంటికి వచ్చిన తర్వాత జయరామయ్య మరింతగా సొమ్మసిల్లిపోయారు. నిన్న సాయంత్రం ఆయనకు రెండుసార్లు వాంతులు, విరేచనాలు కావడంతో పరిస్థితి విషమించింది. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన్ను మళ్లీ కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి బుధవారం తెల్లవారుజామున జయరామయ్య కన్నుమూశారు. జయరామయ్య మృతితో సులానగర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## బాల్క సుమన్ వివాదస్పద వ్యాఖ్యలపై పోలీసులకు ఫిర్యాదు



**మందమర్రి మే 27 (తెలంగాణ వాణి విలేకరి)**

మంచిర్యాల జిల్లా రాజకీయాల్లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయని మన పిల్లలు మిలిటెంట్లు కావాలి అంటూ ప్రజలను ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తు ఆయనపై చర్యలు తీసుకోవాలని కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు టిపిసిసి జాయింట్ కన్వీనర్ రామిళ్ల రాధిక బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామిళ్ల రాధిక మాట్లాడుతూ బాల్క సుమన్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా నిరసనలను అణచివేసి, నిరసన తెలిపిన వారిపై కేసులు నమోదు చేయించారని ఆరోపించారు. బెల్ట్ షాపులకు వ్యతిరేకంగా పోరాడిన మహిళలను కూడా పోలీస్ కేసుల్లో ఇరికించి రిమాండ్‌కు పంపించారని విమర్శించారు. ఇలాంటి వ్యక్తి మళ్లీ ప్రజాప్రతినిధిగా కొనసాగకూడదని, ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఎస్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసి, అక్నాలెడ్జ్ మెంట్ స్వీకరించినట్లు తెలిపారు. బాల్క సుమన్ పై కఠిన చర్యలు తీసుకుని, ప్రజా జీవితంలో కొనసాగకుండా అనర్హత వేటు వేయాలని ప్రభుత్వాన్ని, ఎన్నికల అధికారులను వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగాన్ని గౌరవించే ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను సహించరని అన్నారు.

## డీజీపీ సీవీ ఆనంద్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ ఎమ్మెల్యే జి.విట్టల్ రెడ్డి




**నిర్మల్-ముధోల్: మే 27(తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) సీవీ ఆనంద్‌ను నిర్మల్ జిల్లా ముధోల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జి. విట్టల్ రెడ్డి హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితులు,ప్రజా సమస్యలు మరియు ముధోల్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించినట్లు తెలిసింది.అనంతరం డీజీపీ సీవీ ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు.

# కార్మికుడి వెన్ను విరుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్**

**తెలంగాణ వాణి, ఉమ్మడి వరంగల్ బ్యూరో, ( మే 27) :**



కార్మిక ఉద్యోగ చైతన్య మాసోత్సవం లో భాగంగా 30 పైగా సంఘాల తో సమావేశం నిర్వహించిన అనంతరం మీడియా తో మాట్లాడారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయి. కార్మికులు గోస పడుతున్నారన్నారు.లేబర్ డిపార్ట్మెంట్ లో అధికారులను మా కార్మికులు ఎన్ని దరఖాస్తు లు ఇచ్చిన వారి సమస్యలు పరిష్కారం కాలేదని,కేంద్రం 29 చట్టాలు రద్దు చేసి 4 కోడ్ లు తెచ్చి కార్మికుడి వెన్ను విరిచిందన్నారు.కేంద్రం కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందన్నారు. కార్మికుల పని దినాలు, వేతనాలు, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని,కార్మిక చైతన్య మాసోత్సవం లో భాగంగా కార్మికులను చైతన్యం చేయడం జరిగిందన్నారు.కేంద్ర, రాష్ట్రాలు కార్మికుల పొట్టకొడుతున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల జీవితాలను ఆగం చేసింది.ఆటో కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చడం లేదు.కార్మిక లోకానికి బీఆర్ఎస్ అండగా ఉంటుంది.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పోరాడుతాం.కార్మిక లోకానికి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమీ లేదు.కార్మికుల కనీస వేతనాలు పెంచిన ఘనత కార్మిక పక్షపాతి కేసీఆర్ కే దక్కుతుంది.రిటైర్డ్ ఉద్యోగుల పదవీ విరమణ తర్వాత వారికి దక్కాల్సిన బెనిఫిట్స్ అందడం లేదు.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం మోసం చేసింది.కార్మిక పక్షాన జూన్ 1 న సమావేశం నిర్వహించి కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి పోరాడుతాం. లక్షలాది మంది గిగ్ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యలను పరిష్కరించని పక్షంలో కలిసి వచ్చే వారితో కలిసి పోరాడుతాం.ఆర్టీసీ డ్రైవర్ వడ్ల కొనుగోలు పై ప్రశ్నించినందుకు ఉద్యోగంలో నుంచి తొలగించడం సరికాదు.ప్రశ్నించే వారిపై ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోంది.ఆర్టీసీ డ్రైవర్ కి అండగా ఉంటాం ఆ డ్రైవర్ ను వెంటనే విధుల్లోకి తిరిగి తీసుకోవాలన్నారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు గొప్ప విశ్లేషకులు, మాజీ శాసనమండలి సభ్యులు వారి పట్ల వ్యవహరిస్తున్న తీరును ఖండిస్తున్నాం.వారు మేము గతంలో నిర్వహించిన కార్మిక మాసోత్సవాలకు హాజరై కార్మికులను చైతన్యం చేశారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ రావు కు అండగా ఉంటామన్నారు.కార్యక్రమం లో బీఆర్టీయూ కన్వీనర్ నాయిని రవి,పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు రాజారపు రాజు,సిరికొండ బిక్షపతి,ఎల్పీసీసీ వర్కర్స్ యూనియన్ కాల్వ సుదర్శన్,భాషబోయిన తిరుపతి, రమా చారి,నాయకులు ఎండి ఇస్మాయిల్,ఈసంపల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, జయరాం, సుధాకర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి,రమ,తదితర కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

# పీహెచ్సీలో సాధారణ కాన్పులు పెంచాలి

**డిఎంహెచ్‌ఓ డాక్టర్ తుకారాం రాథోడ్**

**జూలూరుపాడు : మే 27 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పీహెచ్సీ నీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్, ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల నిల్వలు, గర్భిణీల రిజిస్టర్లు, టీకాల కార్యక్రమ అమలు తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. గర్భిణీలకు ఈడిడి క్యాలెండర్ ప్రకారం ప్రసవ తేదీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. ప్రతి గర్భిణికి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు నిర్వహించి, రక్తపోటు, షుగర్, హీమోగ్లోబిన్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. గర్భిణీలు ఐరన్, కాల్షియం మాత్రలు క్రమం తప్పకుండా తీసుకోవాలని, పోషకాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనత నివారించవచ్చని వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే సురక్షిత ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలని, సాధారణ కాన్పుల శాతాన్ని పెంచేందుకు వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. తల్లి మరియు శిశు మరణాలను తగ్గించేందుకు హైరిస్క్ గర్భిణీలను ముందుగానే గుర్తించి అవసరమైన చికిత్స అందించాలని పేర్కొన్నారు.ప్రస్తుతం తీవ్రమైన ఎండలు ఉన్నందున వడదెబ్బ తగలకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుండి 3 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, తగినంత నీరు, మజ్జిగ, కొబ్బరి నీరు, ఓఆర్ఎస్ ద్రావణాలు తీసుకోవాలని తెలిపారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, మలేరియా వ్యాధుల నివారణకు ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, వారానికి ఒకరోజు డ్రై డే పాటించాలని ప్రజలకు తెలియజేయాలని అన్నారు. జ్వరం వచ్చిన వెంటనే సమీప ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు.వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రతి చిన్నారికి సమయానికి టీకాలు అందించాలని ఆదేశించారు. పోషకాహార లోపంతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు.రాబోయే పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం కావడానికి మైక్రో ప్రణాళికను సిద్ధం చేసి, ఐదేళ్ల లోపు పిల్లల లైన్ లిస్ట్ తయారు చేయాలని ఆదేశించారు ఒక్క చిన్నారిని కూడా మిస్ కాకుండా ఇంటింటికి వెళ్లి 0.నుండి 5 సంవత్సరాల పిల్లల కోసం సర్వే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. అలాగే ప్రజలు పరిశుభ్రత పాటించడం, మరుగుదొడ్లు వినియోగించడం, చేతులు సబ్బుతో కడుక్కోవడం వంటి అలవాట్లు అలవరుచుకోవాలని ఆరోగ్య సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ ఎంఎల్హెచ్పి, రాధిక హెచ్వి, నర్సింగ్ ఆఫీసర్, సిబ్బంది, పాల్గొన్నారు.

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

**రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య**

**పెద్దపల్లి: మే,27 (తెలంగాణ వాణి ప్రతినిధి )**



రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల వేదిక , కూర్చోవడానికి ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని, ఆర్,బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఏం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని ఆర్డిఓ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 29 సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు.ముఖ్య అతిథి వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఏ సి పి.జి. కృష్ణ ,కలెక్టరేట్ పరిపాలన అధికారి బి. ప్రకాష్ , సి విభాగం సూపరింటెండెంట్ కుమారస్వామి, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ తాసిల్దార్ రాజయ్య, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**-స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి,**

**పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సర్టిఫికెట్లు అందజేత**

**చౌటుప్పల్,మే 27(తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



గ్రామీణ యువత స్వయం సమృద్ధి సాధించేందుకు నైపుణ్య శిక్షణ ఉచితంగా అందిస్తున్నామని స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ లైన్స్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా అధ్యక్షత వహించారు. చౌటుప్పల్ లో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సౌజన్యంతో నిర్వహిస్తున్న టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ కేంద్రంలో ఉచిత శిక్షణ పొందిన మహిళలకు స్థానిక పురపాలక చైర్ పర్సన్ మొగుదాల పావని తో కలిసి సర్టిఫికెట్లు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ 1995లో అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు దూర దృష్టితో గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వాలని పోచంపల్లి మండలం జలాల్పురం గ్రామంలో స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థను 100 ఎకరాల విస్తీర్ణంలో ప్రారంభించారని తెలిపారు. ఈ సంస్థలో 18 రకాల వృత్తి విద్య కోర్సులలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. 400 మందికి హాస్టల్ సౌకర్యం కూడా ఉందని తెలిపారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందాలంటే మంచి విద్యా అవసరం అన్నారు. మహిళలు కూడా స్వయం ఉపాధితో ఆర్థికంగా అభివృద్ధి చెందినట్లయితే వారికి కుటుంబంలో గౌరవం ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. పురపాలిక చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ తాను కూడా స్వామి రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో కంప్యూటర్ కోర్సులో శిక్షణ పొందాలని తెలిపారు. టైలరింగ్ ఎంబ్రాయిడరీ శిక్షణ పొందిన మహిళలు ఈ వృత్తి ద్వారా ఆదాయం సంపాదించాలని సూచించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరందాసు జగన్నాథ్, లయన్స్ జోనల్ చైర్మన్ పోలోజు శ్రీనివాసచారి, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలువేరు మంగయ్య, గోశిక కరుణాకర్, లయన్స్ క్లబ్ సభ్యులు, ఇన్స్టక్టర్ రుద్ర బాలభారతి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులకు ఐటీడీఏ పీవో రాహుల్ సన్మానం

**భద్రాచలం, మే 27 (తెలంగాణ వాణి)**





గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐటిడీఏ సమావేశ మందిరంలో ఉత్తమ మార్కులు సాధించిన గిరిజన విద్యార్థులను ఐటిడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గౌరవించారు. తల్లిదండ్రుల సమక్షంలో శిక్షణాత్మక పాఠశాలలు, వసతి గృహాలు, గురుకులం పాఠశాలల్లో పదవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ , గ్రూప్ పరీక్షల వరకు విజయం సాధించిన విద్యార్థులకు సన్మాన పత్రాలు, ప్రశంసాపత్రాలు ఐటీడీఏ పీవో రాహుల్ అందించారు. పిఓ రాహుల్ మాట్లాడుతూ, మీకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, పాఠశాలలు , గురువులు పది సంవత్సరాల పాటు మీలో విద్యాభివృద్ధిని చూసుకుంటూ అభ్యాసాన్ని నడిపించారని, ఇప్పటి విజయమే వారి పుణ్యఫలమన్నారు. పదవ తరగతిలో 550 పైన మార్కులు సాధించడం గొప్పదని, ఇదే తొలిదశ అని, ఇదే స్థాయిలో ఆగకూడదని ఆయన విద్యార్థులను హర్షపరిచారు. ఇక ఇంటర్మీడియట్ రెండేళ్లలో సరైన సబ్జెక్టు ఎంపికతో ఎంపీసీ, బైపీసీ వంటి కోర్సులు చదివితే బీటెక్, ఎంబీబీఎస్ వంటి కోర్సులకు దారి దొరుకుతుందని, సీఈసీ, హెచ్ఈసీ చదివే విద్యార్థులు గ్రూప్స్ మరియు సివిల్స్ వంటి పోటీ పరీక్షలలో బలం చూపగలన్నారు. అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో పదవ తరగతి పరీక్షలలో 550 పైన మార్కులు సాధించిన 19 మంది బాల బాలికలకు, ఖమ్మం జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల నుండి ఇద్దరు అలాగే 550 పైన మార్కులు సాధించిన నలుగురు బాలురు, ఐదుగురు బాలికలకు, గురుకులం పాఠశాలలో ఎనిమిది మంది బాలురు, ఇద్దరు బాలికలు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఐదుగురు బాలురు, నలుగురు బాలికలు, ఇంటర్ రెండవ సంవత్సరంలో నలుగురు బాలురు, ఇద్దరు బాలికలు, జేఈఈ మెయిన్స్ ఐదుగురు బాలురు, ఎఫ్ సెట్ అగ్రికల్చర్ ఇద్దరు బాలురు, ముగ్గురు బాలికలు, ఎఫ్ సెట్ ఇంజనీరింగ్ నలుగురు బాలురు, ఒక బాలిక అత్యుత్తమ మార్కులు సాధించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నట్లు ఆయన అన్నారు.కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఆర్సిఓ గురుకులం అరుణకుమారి, ట్రైబల్ వెల్ఫేర్ అధికారులు అశోక్, విజయలక్ష్మి, ఏసీఎంఓలు రమేష్, రాములు, ఏటిడీఓ చంద్రమోహన్, భారతీదేవి, క్రీడల అధికారి గోపాలరావు, పాఠశాల ప్రిన్సిపాల్‌లు, హెచ్ఎంలు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు హాజరయ్యారు. రాహుల్ చివరగా విద్యార్థులకు మరింత పట్టుదలతో చదివి తమకు, కుటుంబానికి, గ్రామానికి గౌరవం తీసుకొస్తూ దేశస్థాయిలో నిలబడాలని ఆహ్వానించారు.

## ఉద్యోగాల పేరుతో రూ.17.50 లక్షలు వసూలు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

- బాధితులు ఇంకెవరైన ఉంటే ముందుకు రావాలి
- ఇచ్చోడ ఎస్హెచ్ఓ నరేష్ కుమార్



**ఇచ్చోడ మే 267 (తెలంగాణ వాణి)**
ఇచ్చోడ మండలంలోని కామగిరి గ్రామానికి చెందిన నక్కల రమణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉద్యోగాల పేరుతో మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ కె. నరేష్ కుమార్ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, నిందితుడు జీడిమెట్లకు చెందిన ఉప్పడి శంకర్ అనే వ్యక్తి కోర్టులో ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి ఫిర్యాదుదారు కుటుంబ సభ్యుల నుంచి దశల వారీగా రూ.18,50,000/– తీసుకున్నాడు. అనంతరం ఉద్యోగాలు ఇప్పించలేనని చెబుతూ డబ్బులు తిరిగి ఇస్తానని చెప్పి కేవలం రూ.1 లక్ష మాత్రమే తిరిగి ఇచ్చి మిగతా రూ.17.50 లక్షలు తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు పేర్కొన్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఉద్యోగాల పేరుతో డబ్బులు డిమాండ్ చేసే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి మోసాలకు గురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. నిందితునిచే బాధింపబడిన ఇతర బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే నిర్భయంగా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు.

## ప్రమాదవశాత్తు వృద్ధుని మృతి



**ధర్మారం :మే 27 (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని దొంగతుర్తి గ్రామానికి చెందిన జుంజిపెల్లి నంబయ్య (80)అనే వృద్ధుడు మంగళవారం మధ్యానం 3గంటలకు ఇంటి నుండి బహిర్ భూమికి వెళ్లి అక్కడి నుండి తమ్మడవేణి కొమరయ్యకు చెందిన వ్యవసాయభావి ర్యాంపు పైన నడుస్తూ బావిలోపలికి వెళుతుండగా ప్రమాదవశాత్తు అదుపు తప్పిన నంబయ్య బోర్లా పడగా అతని మోకాళ్ళకు రక్త గాయాలైనాయి.లేచే సత్తువ లేని ఆవృద్ధుడు అక్కడేవెల్లకిలా పడిపోయిఉన్నాడు. అతన్ని ఎవరు గమనించకపోవడంతో ఎండ దెబ్బ తగిలి నంబయ్య చనిపోయాడు. మృతుని కుమారుడు జుంజిపెల్లి శ్రీనివాస్ బుధవారం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసుకున్నట్లు ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ప్రమాదాల నివారణకు చర్యలు.. బైపాస్ రోడ్డును పరిశీలించిన ప్రభుత్వ విప్



**నకిరేకల్ : మే 27 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ పట్టణంలోని బైపాస్ రోడ్డుపై పద్మశాలి కాలనీ సమీపంలో తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ప్రమాదాలకు కారణమవుతున్న ప్రదేశాన్ని తాత్కాలికంగా మూసివేశారు. అనంతరం కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయనున్న అండర్‌పాస్ రోడ్డును ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల భద్రత ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత పరిష్కార మార్గాలను రూపొందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నియంత్రణ చర్యలు, హెచ్చరిక బోర్డులు, రోడ్డు భద్రతా ఏర్పాట్లు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. అలాగే అండర్‌పాస్ రోడ్డు ఇరువైపులా రహదారిని విస్తరించి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానికుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

## సిపిఆర్ఎంఎస్ కార్డు లేకుండానే రిటైర్డ్ కార్మికులకు ఉచిత వైద్యం అందించాలి

- డైరెక్టర్ (పా) గౌతంపాట్రు కు వినతి పత్రం అందజేత
- పరిమితిని 15 లక్షలకు పెంచాలని బిఎంఎస్ డిమాండ్



**కొత్తగూడెం సింగరేణి, మే 27 (తెలంగాణ వాణి)**
సిపిఆర్ఎంఎస్ కార్డు లేకుండానే సింగరేణి రిటైర్డ్ కార్మికులకు సింగరేణి దవాఖానాలలో ఉచిత వైద్యం కల్పించాలని బిఎంఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బిఎంఎస్ కు అనుబంధంగా ఉన్న సింగరేణి పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భారతీయ మజ్దూర్ సంఘ్ అనుబంధ సంఘం, సీఎంపీ ఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు కొత్త కాపు లక్ష్మారెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం రమాకాంత్, అడ్వైజర్ పులి రాజ రెడ్డి సింగరేణి భవన్లో సింగరేణి డైరెక్టర్ (పా) గౌతమ్ పొట్రును బుధవారం కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. అదేవిధంగా ఆయనతో సమావేశం జరిపి సింగరేణి పెన్షనర్స్ విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పెన్షనర్స్ సమస్యలను సానుకూలంగా స్పందిస్తూ పరిష్కరించుటకు అంగీకరించినట్లు తెలిపారు. ముఖ్యంగా సిపిఆర్ఎంఎస్ కార్డు లేని మాజీ కార్మికులకు సింగరేణి ఆసుపత్రిలలో ఉచితంగా వైద్యం చేయుటకు సానుకూలంగా స్పందించడం జరిగిందని వివరించారు. సింగరేణి హాస్పిటల్స్ లో పెన్షనర్స్ కు సపరేటు వ్యవస్థ ఏర్పాటుకు అంగీకరించనట్లు తెలిపారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి మందులు ఇవ్వాలని 45 రోజులలో మెడికల్ బిల్స్ రియంబర్స్ మెంటు చేయాలని కోరారు. పెన్షనర్స్ ఉన్న చోటుకు సమీపంలో ఉన్న మందుల షాపులలో మందులు ఇవ్వాలని సూచించారు. ప్రతి సంవత్సరం 25,000 ప్రతి సభ్యునికి వైద్య ఖర్చులు ఇవ్వాలని సిపిఆర్ఎంఎస్ లిమిట్ ఎనిమిది లక్షలకు నుండి రు. 15 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వైద్యం చేసిన ప్రతిసారి ఎస్ఎంఎస్ పంపించాలని తదితర సమస్యలపై చర్చించడం జరిగినదని తెలిపారు. దీంతో డైరెక్టర్( పా) సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

- అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి
- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా




**కరీంనగర్, మే 27 (తెలంగాణ వాణి)**
జూన్ 2న జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ సమావేశంలో ఆమె ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే ప్రధాన వేడుకలకు ప్రోటోకాల్‌కు అనుగుణంగా కూర్చోవడానికి సౌకర్యాలు, తాగునీరు, విద్యుత్, భద్రత తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేడుకల్లో ప్రతిబింబించేలా ప్రత్యేక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అగ్నిమాపక శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, వ్యవసాయ శాఖ, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖలు, విద్యుత్ శాఖ తదితర విభాగాల ఆధ్వర్యంలో అంశాల వారీగా ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, మండలాలు, గ్రామ స్థాయిల్లో కూడా ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన––ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన కార్యక్రమాల వివరాలతో పాటు ఆస్తులు, రుణాల పంపిణీ పత్రాలు, మహిళా సంఘాలకు బ్యాంకు అనుసంధాన పత్రాల పంపిణీ కార్యక్రమాలను కూడా నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో మహేశ్వర్, డీసీపీ వెంకటరమణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అకాల వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ధాన్యం తడవకుండా రక్షణ చర్యలు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ అంకిత్





**భద్రాద్రి బ్యూరో, మే 27 (తెలంగాణ వాణి)**
మండలంలోని పెనగడప గ్రామపంచాయతీ పరిధిలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, లోడింగ్, రవాణా ఏర్పాట్లు తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనుగోలు కేంద్రంలో సుమారు 1200 క్వింటాళ్ల ధాన్యం నిల్వలు ఉన్నాయని, వాటిని సుజాతనగర్‌లోని రైస్ మిల్‌కు రెండు రోజులలోపు తరలింపు ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు చేపడుతున్నామని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉంచిన ధాన్యం తడవకుండా టార్పాలిన్లు, కవర్లు ఏర్పాటు చేసి పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వర్షపు నీరు ధాన్యం నిల్వల వద్ద చేరకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలిస్తూ లోడింగ్, రవాణా పనులను సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. రైతులకు కేంద్రాల్లో తాగునీరు, నీడ, సదుపాయాలు వంటి అవసరమైన వసతులు కల్పించాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు .అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రేమ్ కుమార్, డిఎం సతీష్, చుంచుపల్లి తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో సుభాషిని, ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఒకేసారి ఆసరా పెన్షన్లు ఇవ్వాలి

- వర్గీకరణ లేకుండా ఒకేసారి ఆసరా పెన్షన్లు అందజేయాలి
- పభుత్వానికి 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ విజ్ఞప్తి



**కొత్తగూడెం, మే 27 (తెలంగాణ వాణి)**
జూన్ 2న నూతన ఆసరా పెన్షన్ల పంపిణీ కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల ఆశలపై నీళ్లు చల్లవద్దని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం డివిజన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా లక్షల్లో ఆసరా పెన్షన్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, కేవలం రెండు లక్షల మందికే పెన్షన్లు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెబుతుండటంపై ఆందోళన వ్యక్తం చేశారు. అర్హులైన వారిలోనూ ఏ, బి, సి వర్గీకరణ ద్వారా కొంతమందికే పెన్షన్లు ఇస్తారనే వార్తలు వస్తున్నాయని, దీనివల్ల అర్హులందరికీ పెన్షన్లు వస్తాయనే నమ్మకం ప్రజల్లో కలగడం లేదన్నారు. జూన్ 2న సామాజిక పింఛన్లు ఇవ్వడానికి ఇంకా 5 రోజులే ఉన్నప్పటికీ ఆన్‌లైన్ సైట్ ఇవ్వలేదని, దరఖాస్తులు అప్‌లోడ్ చేయడానికి ఎలాంటి జీవో కూడా విడుదల కాలేదని ఆమె తెలిపారు. ఆన్‌లైన్ కేంద్రాలు, మున్సిపల్, గ్రామ కార్యాలయాల్లో దరఖాస్తులు తీసుకోవడం లేదని, సైట్ లేదని చెబుతుండటంతో లబ్ధిదారుల్లో అనుమానాలు పెరుగుతున్నాయని చెప్పారు. ఇంటింటి సర్వే పేరుతో అనర్హుల తొలగింపు అంటూ కోత విధించే ప్రయత్నం జరుగుతోందని, ఈ సర్వేలో అర్హులకు అన్యాయం జరిగితే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఆసరా పెన్షన్‌దారుల లైవ్ ధ్రువీకరణకు మే 15 నుంచి జూన్ 15 వరకు గడువు ఇవ్వడం కూడా అనుమానాలకు తావిస్తోందని అన్నారు. తక్షణమే ఆన్‌లైన్ సైట్ ఇచ్చి, జూన్ 2 లోపు అధికారులు ఎంక్వైరీ చేసిన దరఖాస్తులన్నీ అప్‌లోడ్ చేసి అర్హులందరికీ నూతన ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ 1000, వికలాంగులకు రూ 2000 పెంచి పెన్షన్ అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కరుణశ్రీ, లక్ష్మి, మరమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ధాన్యం కొనుగోలు

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద**



**మంచిర్యాల,మే 27 (తెలంగాణ వాణి):**
ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు, భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని జైపూర్ మండలం టేకుమట్ల గ్రామంలో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జైపూర్ ఎ సి పి వెంకటేశ్వర్లు, మండల తహసీల్దార్ వనజ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 క్వింటాళ్ల ధాన్యం వచ్చేదని, ఈసారి 28 నుండి 32 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వస్తుందని తెలిపారు. జూన్ 6వ తేదీ వరకు ప్రతి సంవత్సరం కొనుగోలు లక్ష్యం పూర్తి అయ్యేదని, ఈ సంవత్సరం 4వ తేదీ వరకు 1 లక్ష 70 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతుల సంక్షేమంలో భాగంగా పెద్దపల్లి లో 2 గోదాములు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, పశ్చిమ బెంగాల్ లో జరిగిన ఎన్నికల నేపథ్యంలో హమాలీల కొరత ఏర్పడినందున స్థానికంగా హమాలీలను తీసుకొని ధాన్యం ఎగుమతి, దిగుమతులను వేగవంతం చేయడం జరిగిందని తెలిపారు. లారీలు సమకూర్చడం కొరకు సింగరేణి సంస్థతో మాట్లాడగా లారీలను అందించేందుకు సంస్థ సిద్ధంగా ఉందని, 10 ఇసుక లారీలను సైతం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కొందరు ఉద్దేశపూర్వకంగా రైతులను ఆందోళన చేపట్టే దిశగా రెచ్చగొడుతున్నారని, పార్టీలకు అతీతంగా రైతుల సంక్షేమం కోసం కలిసి రావాలని తెలిపారు. చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని, రైతులకు ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కొన్ని ప్రాంతాలలో పంట ఆలస్యంగా వస్తుందని, ఆయా ప్రాంతాల రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజా సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయల సన్న రకం వడ్ల బోనస్, గృహ జ్యోతి, ఇతర పథకాల ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## 26వ డివిజన్‌లో 'రేవంత్ అన్న కానుక -ఇందిరమ్మ సారి చీర' పంపిణీ



**కరీంనగర్ టౌన్:మే 27 (తెలంగాణ వాణి)'**
ప్రజా పాలన – ప్రగతి నివేదిక'లో భాగంగా,కరీంనగర్ నగరంలో ని 26వ డివిజన్ సుభాష్ నగర్ టీ ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్‌లో స్థానిక కార్పొరేటర్ వైద్యుల అంజన్ కుమార్ ఆధ్వర్యంలో 'రేవంత్ అన్న కానుక –ఇందిరమ్మ చీరల పంపిణీ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఢ కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వి.అంజన్ కుమార్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం మహిళ లకు పెద్దపీట వేస్తోంది. మహి ళా మణులను కోటీశ్వరులు చేయాలనే ధృఢ సంకల్పంతో ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోం ది. వడ్డీ లేని రుణాలు,మహి ళా సంఘాల చేత పెట్రోల్ బంకులు,బస్సులు,డి–మార్ట్ వంటి సూపర్ మార్కెట్ల నిర్వ హణకు ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఇందిరమ్మ ఇండ్లు,వడ్డీ లేని రుణాలు వంటి పథకాలతో ప్రతి కుటుం బానికి లబ్ధి చేకూరుస్తోంది. మహిళా సాధికారతే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి ని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీరంతా నిండు మనసుతో ఆశీర్వదించాలని" కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ కార్పొ రేటర్ వైద్యుల శ్రీదేవి,కో–ఆప్ష న్ సభ్యురాలు చిగురి వెంకట మ్మ హాజరయ్యారు. వార్డ్ ఆఫీసర్ రాకేష్,మహిళా సంఘాల సి ఓ దీప,ఆర్ పి లు విజయలక్ష్మి,చిగురు శ్రీలక్ష్మి, కనకలక్ష్మి,కళావతి పాల్గొ న్నారు. కాంగ్రెస్ నాయకులు బి. సంతు,భూకంపాస్ భాను ప్రకాష్,చిరు మదన్ తదితరు లతో పాటు డివిజన్‌కు చెందిన మహిళలు,కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యాన్ కు ఉరేసుకుని వివాహిత మృతి



**ధర్మారం :మే 27 (తెలంగాణ వాణి )**
పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన వివాహిత జుట్టు హారిక (25) ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి ఫ్యాన్ కు చీరతో ఉరేసుకొని మృతి చెందింది. పోలీసులు గ్రామస్తుల తెలిపిన వివరాల మేరకు రామడుగు మండలం రంగసాయిపల్లి గ్రామానికి చెందిన హారిక మల్లాపూర్ గ్రామానికి చెందిన జుట్టు శరత్ ను సంవత్సరం నర క్రితం రెండో పెళ్లి చేసుకున్నది. హారిక కు కొన్ని సంవత్సరాలుగా మానసిక స్థితి సరిగా లేని కారణంగా ఆమె తల్లిదండ్రులను భర్తను తరచూ డబ్బులు ఇవ్వమంటూ ఇబ్బంది పెట్టేది. పెళ్లి అనంతరం కూడా ఆమె భర్తను డబ్బులు ఇవ్వాలని బంగారం కొనివ్వాలని ఇబ్బంది పెట్టేది. ఈ క్రమంలో మంగళవారం హారిక తన భర్త శరత్ ను డబ్బులు ఇవ్వాలని గొడవ పడింది. క్షణికావేశంలో మనస్థాపానికి గురైన హారిక ఇంట్లో ఎవరు లేని సమయం చూసి ఫ్యాన్ కు చీరతో ఉరేసుకుని చనిపోయింది. హారిక తండ్రి గుడ్ల రాజయ్య ధర్మారం పోలీస్ స్టేషన్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ విలేకరులకు తెలిపారు.



అమ్మ జ్ఞాపకాలతో భావోద్వేగానికి గురైన

# శ్రీగౌరి ప్రియ

తెలుగు సినీ పరిశ్రమలో విభిన్న పాత్రలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న యువ నటి శ్రీ గౌరి ప్రియ మరోసారి వార్తల్లో నిలిచింది. సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ తెలుగమ్మాయి ప్రస్తుతం హీరో కిరణ్ అబ్బవరంతో కలిసి 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రంలో నటిస్తోంది. తాజాగా ఈ సినిమా నుంచి విడుదలైన 'వదలనే' పాట ఆవిష్కరణ కార్యక్రమంలో ఆమె చేసిన భావోద్వేగ వ్యాఖ్యలు అందరినీ కదిలించాయి. హైదరాబాద్‌లో సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించిన 'వదలనే' పాట విడుదల కార్యక్రమంలో చిత్ర బృందం మొత్తం పాల్గొంది. ఈ సందర్భంగా వ్యాఖ్యాత స్రవంతి చొక్కారపు వేదికపై ఉన్న నటీనటులను ఉద్దేశించి "ఈ పాటలోని సాహిత్యాన్ని ఎవరికి అంకితం చేస్తారు?" అని ప్రశ్నించింది. ఈ ప్రశ్నకు సమాధానం చెప్పే క్రమంలో శ్రీ గౌరి ప్రియ ఒక్కసారిగా భావోద్వేగానికి లోనైంది. "నిజంగా చెప్పాలంటే మా అమ్మ నన్ను వదిలేసి మూడేళ్లు అయింది. కానీ తను నన్ను అసలు వదల్లేదు. నేను కూడా తనను ఎప్పటికీ వదలను. ఈ విషయం తనకు తెలుసు.. నాకు తెలుసు. ఈ పాటలోని ప్రతి లైన్‌ను మా అమ్మకే అంకితం చేస్తున్నాను" అంటూ ఆమె కన్నీటి గొంతుతో చెప్పింది. ఆమె మాటలు విన్న వెంటనే కార్యక్రమంలో ఉన్నవారు కొద్దిసేపు మౌనంగా మారిపోయారు. ఈ వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వేగంగా వైరల్ అవుతోంది. అభిమానులు, సినీ ప్రేక్షకులు శ్రీ గౌరి ప్రియ ధైర్యాన్ని ప్రశంసిస్తూ స్పందిస్తున్నారు. మూడేళ్ల క్రితం శ్రీ గౌరి ప్రియ తల్లి వసుంధర క్యాన్సర్ కారణంగా కన్నుమూశారు. తల్లితో తనకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉండేదని ఆమె ఇప్పటికే పలు ఇంటర్వ్యూల్లో వెల్లడించింది. కేవలం తల్లిగానే కాకుండా మంచి స్నేహితురాలిలా తనతో ఉండేదని, ప్రతి విషయాన్ని పంచుకునేదని చెప్పింది. తల్లి మరణం తర్వాత కొంతకాలం తీవ్ర మానసిక వేదన అనుభవించిన శ్రీ గౌరి ప్రియ.. ఆ బాధను అధిగమించి మళ్లీ తన నటనా ప్రయాణంపై దృష్టి పెట్టింది. ఇప్పటికే 'మెయిల్', 'మోడర్న్ లవ్ చెన్నై', 'మ్యాడ్', 'రైటర్ పద్మభూషణ్', 'లవర్', 'హ్యాపీ రాజ్' వంటి చిత్రాల ద్వారా ప్రేక్షకులకు చేరువైన శ్రీ గౌరి ప్రియ.. ఇప్పుడు వరుస అవకాశాలతో బిజీగా మారింది. ప్రస్తుతం 'చెన్నై లవ్ స్టోరీ'తో పాటు 'వీసా - వింటారా సరదాగా', 'బ్రో కోడ్' వంటి చిత్రాల్లో నటిస్తోంది. హీరో కిరణ్ అబ్బవరం ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న 'చెన్నై లవ్ స్టోరీ' చిత్రానికి రవి నంబూరి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు మణిశర్మ సంగీతం అందిస్తున్న ఈ చిత్రంపై యువ ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి.

## ఎపిక్ నుంచి ప్రియసఖి సాంగ్ విడుదల

'జీవితాన్ని మార్చేశావే బుజ్జి నెమలి.. స్వర్గంలోతు చూపించావే పూల కడలి' అంటూ వైష్ణవీ చైతన్యపై పొగడ్తలు కురిపిస్తున్నారు హీరో ఆనంద్ దేవరకొండ. వీరిద్దరూ ప్రధానపాత్రల్లో నటిస్తోన్న చిత్రం 'ఎపిక్- ఫస్ట్ సెమిస్టర్'. మిడిల్‌క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కిస్తున్న చిత్రమిది. తాజాగా ఈ సినిమా నుంచి 'ప్రియసఖి..' అంటూ సాగే పాటను టీమ్ విడుదల చేసింది. సురేశ్ బానిశెట్టి లిరిక్స్ రాయగా.. కేఎస్ హరిశంకర్ ఆలపించారు.



# 'విశ్వంభర'పై పెరుగుతున్న ఉత్కంఠ




మెగాస్టార్ చిరంజీవి వరుస చిత్రాలతో సినీ అభిమానులను అలరిస్తున్న వేళ.. ప్రస్తుతం అందరి దృష్టి మాత్రం భారీ ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'పైనే నిలిచింది. ఇటీవల విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' ఘన విజయంతో అభిమానుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, వెంటనే దర్శకుడు బాబీతో మరో భారీ ప్రాజెక్ట్‌ను కూడా చిరంజీవి ప్రారంభించారు. ఇప్పటికే ఆ సినిమా చిత్రీకరణ వేగంగా కొనసాగుతుండగా.. చాలా కాలం క్రితమే ప్రారంభమైన 'విశ్వంభర' మాత్రం ఇంకా విడుదల తేదీ ప్రకటించకపోవడంతో అభిమానుల్లో ఆందోళన పెరుగుతోంది. దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న 'విశ్వంభర' మెగాస్టార్ కెరీర్‌లోనే అత్యంత భారీ ఫాంటసీ చిత్రాల్లో ఒకటిగా రూపొందుతోంది. అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్, భారీ సెట్స్, విస్తారమైన నిర్మాణ వ్యయంతో ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ప్రారంభం నుంచే సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్, పోస్టర్లతో ఆసక్తిని పెంచిన మేకర్స్.. ఆ తర్వాత మాత్రం పెద్దగా అప్‌డేట్స్ ఇవ్వకపోవడంతో అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ దాదాపు పూర్తయిందనే వార్తలు సినీ వర్గాల్లో వినిపిస్తున్నప్పటికీ.. విడుదలపై మాత్రం స్పష్టత లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. మొదట ఈ చిత్రాన్ని వేసవి కానుకగా విడుదల చేస్తారనే ప్రచారం జరిగింది. కానీ ప్రస్తుతం పరిస్థితులు చూస్తుంటే ఆ ప్రణాళిక వాయిదా పడినట్టే కనిపిస్తోంది. దీంతో అభిమానులు సామాజిక మాధ్యమాల్లో స్పందిస్తూ "సినిమా విడుదల ఎప్పుడు?", "ఒక్క అప్‌డేట్ అయినా ఇవ్వండి", "ఇంకెంతకాలం ఎదురుచూడాలి?" అంటూ ప్రశ్నిస్తున్నారు. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. 'విశ్వంభర' ఆలస్యానికి ప్రధాన కారణం విజువల్ ఎఫెక్ట్స్ పనులేనని తెలుస్తోంది. ఫాంటసీ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రానికి అత్యున్నత స్థాయి దృశ్య ప్రభావాలు అవసరం కావడంతో.. నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా మేకర్స్ జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు టాక్ వినిపిస్తోంది. ప్రేక్షకులకు హాలీవుడ్ స్థాయి విజువల్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో చిత్రబృందం పని చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ విషయాలపై ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు. మెగాస్టార్ సినిమా అంటే అభిమానుల్లో అంచనాలు ఎప్పుడూ ఆకాశాన్నంటుతాయి. అందులోనూ ఫాంటసీ జానర్‌లో తెరకెక్కుతున్న 'విశ్వంభర'పై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. కానీ ఒకవైపు కొత్త సినిమాలు వరుసగా ప్రకటిస్తుండగా.. మరోవైపు ఈ ప్రాజెక్ట్‌పై నిశ్శబ్దం కొనసాగడం అభిమానుల్లో కొంత అసంతృప్తిని పెంచుతోంది. ఇక మేకర్స్ త్వరలోనే విడుదల తేదీతో పాటు భారీ అప్‌డేట్ ఇస్తారని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.

# అవకాశాల కోసం ఎదురుచూస్తున్న 'అర్జున్ రెడ్డి' భామ



ఒక్క సినిమా జీవితాన్ని పూర్తిగా మార్చేస్తుంది అంటారు. కానీ కొన్నిసార్లు భారీ విజయంతో వచ్చిన గుర్తింపు కూడా నటీనటుల కెరీర్‌ను ఎక్కువ కాలం నిలబెట్టలేకపోతుంది. అలాంటి ఉదాహరణల్లో నటి షాలిని పాండే ఒకరు. యువ హీరో విజయ్ దేవరకొండ, దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వచ్చిన 'అర్జున్ రెడ్డి' చిత్రం ఎంతటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఆ సినిమాతో విజయ్ స్టార్ హీరోగా, సందీప్ స్టార్ దర్శకుడిగా ఒక్కరాత్రిలోనే మారిపోయారు. అదే చిత్రంలో అమాయకపు యువతిగా నటించిన షాలిని పాండే కూడా ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. అయితే ఆమె కెరీర్ మాత్రం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదు. 'అర్జున్ రెడ్డి'లో ప్రీతి పాత్రలో షాలిని చూపించిన అమాయకత్వం, భావోద్వేగ నటన ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. తొలి సినిమాతోనే ఆమెకు మంచి భవిష్యత్తు ఉంటుందని సినీ వర్గాలు అంచనా వేశాయి. కానీ ఆ తర్వాత వచ్చిన అవకాశాలు మాత్రం ఆమె కెరీర్‌ను నిలబెట్టలేకపోయాయి. తెలుగు చిత్రాల్లో కొన్ని అవకాశాలు వచ్చినప్పటికీ అవి పెద్ద విజయాలను అందుకోలేదు. దీంతో ఆమెకు స్టార్ హీరోయిన్ స్థాయి దక్కలేదు. తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో కూడా షాలిని నటించింది. కానీ అక్కడ కూడా ఆమెకు అదృష్టం కలిసి రాలేదు. వరుసగా సినిమాలు చేసినప్పటికీ సరైన విజయాలు లేకపోవడంతో కెరీర్ నెమ్మదించింది. తర్వాత బాలీవుడ్‌పై దృష్టి పెట్టిన ఈ భామ అక్కడ కూడా పలు చిత్రాల్లో నటించింది. కానీ హిందీ ప్రేక్షకుల నుంచి కూడా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదు. దీంతో ప్రస్తుతం ఆమెకు సినిమా అవకాశాలు తగ్గిపోయిన పరిస్థితి కనిపిస్తోంది. సినిమాల్లో అవకాశాలు తగ్గినా సోషల్ మీడియాలో మాత్రం షాలిని పాండే మంచి క్రేజ్‌ను సంపాదించుకుంది. ఒకప్పుడు కాస్త బొద్దుగా కనిపించిన ఆమె ఇప్పుడు పూర్తిగా మారిపోయి సన్నగా, మరింత గ్లామరస్‌గా కనిపిస్తోంది. తరచూ ఫోటోషూట్లు చేస్తూ సోషల్ మీడియాలో అభిమానులను ఆకట్టుకుంటోంది. ఆధునిక దుస్తుల్లో, స్టైలిష్ లుక్స్‌తో ఆమె పంచుకుంటున్న ఫోటోలు నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ప్రస్తుతం ఆమె షేర్ చేస్తున్న గ్లామర్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. "ఇంత అందంగా ఉన్నా అవకాశాలు ఎందుకు రావడం లేదు?", "మళ్లీ మంచి కంబ్యాక్ ఇవ్వాలి" అంటూ అభిమానులు కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు ఆమె నటనకు సరైన పాత్రలు దొరకలేదని అభిప్రాయపడుతున్నారు. తొలి సినిమాతోనే స్టార్‌డమ్ అందుకున్నప్పటికీ.. ఆ తర్వాత వరుస ఫ్లాపులు షాలిని కెరీర్‌ను దెబ్బతీశాయి. అయినప్పటికీ ఆమె సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ అభిమానులతో టచ్‌లోనే ఉంది. ఇప్పుడు మళ్లీ సరైన కథ, బలమైన పాత్రతో తెలుగు తెరపైకి రావాలని ఆమె అభిమానులు ఆశిస్తున్నారు. మరి షాలిని పాండే మరోసారి టాలీవుడ్‌లో బిజీ హీరోయిన్‌గా మారుతుందా లేదా అన్నది చూడాలి.

# అనన్య నాట్యంపై ట్రోల్స్



బాలీవుడ్ నటి అనన్య పాండే మరోసారి సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశంగా మారింది. గతంలో విజయ్ దేవరకొండతో కలిసి నటించిన 'లైగర్' చిత్రం ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడంతో విమర్శలు ఎదుర్కొన్న ఆమె.. ఇప్పుడు కొత్త ప్రేమకథా చిత్రం 'చాంద్ మేరా దిల్'తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రముఖ నిర్మాత కరణ్ జోహార్ తన ధర్మ ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మించిన ఈ చిత్రంలో 'కిల్' చిత్రంతో గుర్తింపు తెచ్చుకున్న లక్ష్య లాల్వాని కథానాయకుడిగా నటించాడు. హైదరాబాద్ నగరాన్ని నేపథ్యంగా తీసుకుని కాలేజీ ప్రేమకథగా రూపొందిన ఈ సినిమా యువతను ఆకట్టుకునేలా రూపొందించామని చిత్రబృందం చెబుతోంది. అయితే ప్రస్తుతం సినిమా కంటే అందులోని ఒక నృత్య సన్నివేశమే ఎక్కువ చర్చకు దారితీస్తోంది. చిత్రంలో అనన్య పాండే చేసిన భరతనాట్య ప్రదర్శనపై సామాజిక మాధ్యమాల్లో తీవ్ర స్థాయిలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఆమె నృత్య కదలికలు, హావభావాలు సంప్రదాయ భరతనాట్య శైలికి విరుద్ధంగా ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. "భరతనాట్యాన్ని వినోదంగా మార్చేశారా?" అంటూ కొందరు వ్యంగ్య వ్యాఖ్యలు చేస్తుండగా.. మరికొందరు మాత్రం దర్శకుడి ఆలోచన ప్రకారమే ఆ సన్నివేశాన్ని చిత్రీకరించారని సమర్థిస్తున్నారు. ఈ వివాదంతో నటి అనన్య పాండేతో పాటు దర్శకుడు వివేక్ సోనీ కూడా విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఆ నృత్య దృశ్యానికి సంబంధించిన చిన్న వీడియో క్లిప్ సామాజిక మాధ్యమాల్లో విపరీతంగా వైరల్ అవుతూ అనేక వ్యంగ్య చిత్రాలు, మీమ్స్‌కు కారణమవుతోంది. ముఖ్యంగా సంప్రదాయ నృత్య కళల అభిమానులు ఈ సన్నివేశంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇక వసూళ్ల పరంగా చూస్తే.. 'చాంద్ మేరా దిల్' చిత్రానికి మిశ్రమ స్పందన లభిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. తొలి వారాంతంలో సినిమా ఆశించిన స్థాయిలో వసూళ్లు సాధించలేదని సమాచారం. మొదటి మూడు రోజుల్లోనే రూ.15 కోట్ల మార్క్‌ను దాటలేదనే వార్తలు వినిపిస్తున్నాయి. అయినప్పటికీ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ భారీ చర్చ సినిమాకు అదనపు ప్రచారంగా మారుతోందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రతికూల స్పందన వచ్చినా, వైరల్ హడావుడి కారణంగా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఈ వివాదం సినిమా భవిష్యత్ వసూళ్లపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాల్సి ఉంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S) Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com